విద్యా మంత్రిత్వశాఖ
MINISTRY OF
EDUCATION



# జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు

# (ఎస్ పి ఎస్ టి)

Telugu - తెలుగు

ఎస్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం, 2023

**పేరా 5.20, జాతీయ విద్యా విధానం (ఎస్ఈపి) 2020**

" 2020 నాటికి జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి ద్వారా ఉపాధ్యాయులకు జాతీయ వృత్తి ప్రమాణాల (ఎన్ పిఎస్ టి) ఒక సాధారణ మార్గదర్శక సముదాయాన్ని అభివృద్ధిపరిచి, ఎన్ సి ఇ ఆర్ టి, ఎస్ సి ఇ ఆర్ టి లు, విభిన్న స్థాయి, ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను సిద్ధపరచటం - అభివృద్ధిలో నిపుణులైన సంస్థలు, వృత్తి విద్యలో నిపుణుల సంస్థలు, ఉన్నత విద్యా సంస్థల సంప్రదింపులతో దానిని జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (జిఈసి) కింద ఒక ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెట్టింగ్ బాడీ (పి ఎస్ ఎస్ బి)గా ఒక కొత్త రూపంలో పునర్నిర్మించటం జరుగుతుంది. ఆ స్థాయికి కావలసిన ప్రమాణాలు నైపుణ్యం/శ్రేణులతోపాటుగా వివిధ స్థాయిలలో ఉపాధ్యాయుని పాత్ర - అంచనాలను సామర్థ్యాలను ఇముడ్చుకొని ఉంటుంది. ఇది పనితీరు మదింపు కోసం ప్రమాణాలను కూడా కలిగి ఉంటుంది. ప్రతి దశకు, ఆవర్తన ప్రాతిపదికన నిర్వహించబడుతుంది. ఎన్ పిఎస్ టి - సేవకు ముందు ఉపాధ్యాయ విద్య కార్యక్రమాల రూపకల్పన గురించి కూడా తెలియజేస్తుంది. దీనిని రాష్ట్రాలు ఆదత్తం చేసుకోవచ్చు. పదవీకాలం, వృత్తిపరమైన అభివృద్ధి ప్రయత్నాలు, జీతం పెరుగుదల, పదోన్నతులు, ఇతర గుర్తింపులతో సహా ఉపాధ్యాయ వృత్తి నిర్వహణపరమైన అన్ని అంశాలను నిర్ణయించవచ్చు. పదోన్నతులు, జీతాల పెంపుదలలు పదవీ కాలం లేదా సీనియారిటీ వంటి వాటి ఆధారంగా జరగవు, కానీ అటువంటి మదింపు ఆధారంగా మాత్రమే జరుగుతాయి. వృత్తిపరమైన ప్రమాణాలను 2030లో సమీక్షించంతోపాటుగా సవరించటం కూడా జరుగుతుంది.తదనంతరం, ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి, వ్యవస్థ సమర్థతను కఠినమైన అనుభావిక ఆధారంగా విశ్లేషించటం జరుగుతుంది"

"ఎక్కడైతే ప్రతి విద్యార్థి తనను ఆహ్వానిస్తున్నట్టు, తన పట్ల శ్రద్ధవహిస్తున్నట్టు భావిస్తారో; ఎక్కడైతే సురక్షిత, ప్రేరణాత్మక, నేర్చుకునే వాతావరణం ఉంటుందో; ఎక్కడైతే విస్తృతమైన విద్యావకాశాలు, విభిన్న అనుభవాలను అందించడం జరుగుతుందో; ఎక్కడైతే మంచి మౌలిక సదుపాయాలు, తగిన వనరులు విద్యార్థులందరికీ అందుబాటులో వుంటాయో అదే ఒక ఉత్తమ విద్యా సంస్థ అవుతుంది. ఈ గుణాలను సాధించడం ప్రతి విద్యా సంస్థ లక్ష్యం కావాలి. అయితే, అదేసమయంలో అన్ని విద్యా సంస్థల మధ్య, విద్యకు సంబంధించిన అన్ని దశల్లో నిరంతర సమన్వయం, పరస్పర సహకారం ఉండాలి".

“A good education institution is one in which every student feels welcomed and cared for, where a safe and stimulating learning environment exists, where a wide range of learning experiences are offered, and where good physical infrastructure and appropriate resources conducive to learning are available to all students. Attaining these qualities must be the goal of every educational institution. However, at the same time, there must also be seamless integration and coordination across institutions and across all stages of education”.

**Dharmendra Pradhan**
Hon’ble Minister for Education; Skill Development and Entrepreneurship
Government of India
Shastri Bhawan
New Delhi-110001

**ధర్మేంద్ర ప్రధాన్**
గౌరవనీయ విద్యా నైపుణ్యాభివృద్ధి
ఎంటర్‌ప్రెన్యూర్ శాఖమంత్రి
భారత ప్రభుత్వం, శాస్త్రి భవన్
న్యూఢిల్లీ - 110001



# సందేశం

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020 - దేశ విద్యా ప్రగతిలో శ్రేష్టతా సాధనకు ఒక మార్గదర్శిగా పనిచేస్తుంది. ముందుచూపు విధానం ద్వారా ఇది ఉపాధ్యాయ విద్యా విధానాన్ని మేధో వంతం చేయడమేకాకుండా - 21 వ శతాబ్దంలో ఎదురయ్యే సవాళ్ళకు, అవకాశాలకు అనుగుణంగా, అనివార్యమైన అభ్యసన పట్ల అనురక్తి, విమర్శనాత్మక ఆలోచనా పద్ధతి, సృజనాత్మకత, ఉపాధ్యాయులను సిద్ధం చేయడంలో అనివార్యమైన లక్షణాలను పెంపొందించుకుని ఉపాధ్యాయులు అన్ని విధాలా సంసిద్ధమయ్యేట్టు చేస్తుంది.

భావితరం ఆలోచనలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అంగీకరిస్తూ, ఉపాధ్యాయులకు అవసరమైన ఉపకరణాలను, జ్ఞానాన్ని అందించడం అత్యంత ముఖ్యమని విధానం గుర్తిస్తుంది. ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ప్రమాణాలు, ప్రభావపూరిత బోధనా అభ్యాసాల కోసం అంచనాలు, మార్గదర్శకాలను వివరించడం ద్వారా విద్యా నాణ్యతను నిర్ధారించడానికి అవసరం. ఈ ప్రమాణాలు ఉపాధ్యాయుల నైపుణ్యాలు, జ్ఞానం, సామర్థ్యాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సి టి ఇ) నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్ (ఎన్‌పిఎస్‌టి) మార్గదర్శక ప్రతిని మార్గనిర్దేశక సూత్రాల సంకలనంగా అభివృద్ధి చేసింది. ఊహిస్తున్న బాధ్యతలు, సామర్థ్యాలను అంతర్లీనంగా వ్యక్తీకరించింది. వివిధ స్థాయిలలో, వృత్తిపరమైన వివిధ దశలలో ఒక నైపుణ్యంగల ఉపాధ్యాయుని పాత్రగా సేవచేస్తూ ఇంకా చైతన్యవంతమైన బోధనా శక్తిని పెంపొందించడానికి ఒక నిర్దిష్టప్రమాణంగా ఉపయోగపడుతుంది.

నిరంతర ప్రయత్నాలతో, మన దేశ విద్యా రంగం రాబోయే తరాలకు ప్రయోజనం చేకూర్చే సానుకూల పరివర్తనలను చూస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

**(ధర్మేంద్ర ప్రధాన్)**

# సందేశం



**అన్నపూర్ణ దేవి**

**గౌరవనీయ విద్యాశాఖ సహాయ మంత్రి,**

**విద్యా మంత్రిత్వ శాఖ,**

**భారత ప్రభుత్వం**

జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి) ఉపాధ్యాయ వృత్తిని ఉన్నతీకరించడానికి, అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిని నెలకొల్పింది. ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం విద్యావేత్తలు, నిపుణులు, సంస్థలు, విద్యారంగంలోని ఇతర భాగస్వాములతో కలిసి సంప్రదింపులు, పరిశోధనలు జరిపి రూపొందించబడింది. ఈ ప్రమాణాలు 21వ శతాబ్దంలో ప్రభావవంతమైన బోధనను నిర్వచించే ముఖ్యమైన జ్ఞానం, నైపుణ్యాలు, స్వభావాలను కలిగి ఉంటాయి. ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం సమగ్రమైన రూపురేఖను అందిస్తుంది. ఇది ఉపాధ్యాయులకు స్పష్టమైన అంచనాలను మాత్రమే కాకుండా నైతిక ప్రవర్తనను, నైతికతని, విషయ పరిజ్ఞానాన్ని, వృత్తి నిర్వహణను నిరంతరం మెరుగుపరిచే సంస్కృతిని ప్రోత్సహిస్తుంది.

ఈ ప్రమాణాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి (ఎన్‌సిటిఇ)కి, ఇందులో భాగస్వాములైన వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

****************************************************************************

# సందేశం



**సంజయ్ కుమార్, ఐఏఎస్**

*కార్యదర్శి*

*పాఠశాల విద్య , అక్షరాస్యత విభాగం,*


*విద్యా మంత్రిత్వ శాఖ,*

భారత ప్రభుత్వం

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020 భారతదేశంలో ఉపాధ్యాయ విద్యా రంగంలో పరివర్తనాత్మక సంస్కరణలను తీసుకువచ్చింది. అందరికీ సంపూర్ణమైన, నాణ్యమైన విద్య అనే లక్ష్యాన్ని సాధించేందుకు, ఈ విధానం ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది; అన్ని సంస్కరణలకు ఉపాధ్యాయులను కేంద్ర బిందువుగా చేసింది. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి (ఎన్‌సిటిఇ) జాతీయ విద్యా విధానం 2020లో పేర్కొన్న అన్ని లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాల (ఎన్‌పిఎస్‌టి) సమగ్ర మార్గదర్శక పత్రాన్ని రూపొందించింది. చర్చలు/సంప్రదింపుల ద్వారా, విభిన్న భాగస్వాముల సహకారంతో, బాటమ్-అప్ విధానంను, వివిధ స్థాయి పరిశోధనలను అనుసరించి ఈ పత్రాన్ని తయారు చేయడం జరిగింది. ఉపాధ్యాయుల యోగ్యతను పెంపొందించడంలో ఈ మార్గదర్శక పత్రం ఉత్ప్రేరకంగా ఉంటుందని, వారు ప్రపంచ ప్రమాణాలకు సమానస్థాయి ఉపాధ్యాయులుగా మారేందుకు వీలు కల్పిస్తుందని నేను ఆశిస్తున్నాను.

ఎన్‌సిటిఇకి,ఈ పనిలో నిమగ్నమైన భాగస్వాములందరికీ నా హృదయపూర్వక అభినందనలు.

# సందేశం



ఎన్ఈపి 2020 అత్యంత నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత నిస్తుంది. అది ఉపాధ్యాయుల పని పరిధిని, 21వ శతాబ్దపు నైపుణ్యాలను ఏర్పరుస్తుంది. జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణ మార్గదర్శక పత్రం (ఎన్‌పిఎస్‌టి) నిపుణులైన ఉపాధ్యాయులను తయారు చేయడం, విద్యార్థుల విద్యా లక్ష్యాలను సాధించడం లక్ష్యంగా పెట్టుకుంటుంది. పనిలో, ప్రవర్తనలో అత్యున్నత ప్రమాణాలను సాధించడానికి జవాబుదారీలైన ఉపాధ్యాయులకు ఎన్‌పిఎస్‌టి ఒక వేదికను కల్పిస్తుంది. ఎన్‌పిఎస్‌టిలో నిర్వచించిన సాధారణ ప్రమాణాలు ఉపాధ్యాయుల నైతికత, విలువల మీద, వారి పరిపూర్ణ విషయ పరిజ్ఞానం మీద, వృత్తిపరమైన సంబంధాలూ వృత్తిపరమైన అభివృద్ధి ప్రణాళికమీదా దృష్టిని కేంద్రీకరిస్తాయి.

నేను భాగస్వాములందరి సంపూర్ణ సహకారంతో నాణ్యమైన విద్యను అందరికీ సాధించడంలో ఒక సామర్థ్య స్ఫూర్తిని పెంపొందించడం కోసం ఎదురు చూస్తున్నాను.

**ప్రొఫెసర్ యోగేష్ సింగ్**

**అధ్యక్షులు**

**ఎన్‌సిటిఇ, న్యూ ఢిల్లీ.**

.

*****************************************************************************

# సందేశం



ఒక చట్టబద్ధమైన సంస్థగా జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి (ఎన్‌సిటిఇ) భారతదేశంలో ఉపాధ్యాయ విద్య నాణ్యతను పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టింది. నాణ్యమైన బోధనకు, అభ్యసన ప్రక్రియకు ముందస్తుగా కావలసింది అత్యంత నాణ్యత కలిగిన ఉపాధ్యాయులని జాతీయ విద్యా విధానం 2020 గుర్తించింది. అందుకు అనుగుణంగా జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి) 2020లోని పేరా 5.20లో ప్రతిపాదించిన విధంగా, ఎన్ సిటిఇ జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాల మార్గదర్శక పత్రం (ఎన్‌పిఎస్‌టి) ను తీసుకొచ్చింది. మార్గదర్శక పత్రంలో పేర్కొన్న ప్రమాణాలు ఉపాధ్యాయుల కోసం వృత్తిపరమైన ప్రమాణాల పట్టికను కలిగి ఉన్నాయి. ఇవి ఉపాధ్యాయులు ఏం తెలుసుకోవాలి, వారు ఎలా పని చేయాలి, 21వ శతాబ్దంలో సమర్థవంతమైన బోధన కోసం తమ వృత్తి నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి అని వివరిస్తాయి. ఒక ఉపాధ్యాయుడి నుంచి వివిధ దశలలో నైపుణ్యాన్ని లేదా ఆయా స్థాయిలలో వారి వృత్తిపరమైన అనుభవాన్ని, సామర్థ్యాలను అంచనాలను ఎన్‌పిఎస్‌టి సమీక్షిస్తుంది.

జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి) గురించిన ఈ మార్గదర్శక పత్రాన్ని అభివృద్ధి పరచడానికి, రూపొందించడానికి సహకరించిన నా సీనియర్ అధికారులకు, ముసాయిదా కమిటీ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**కేసాంగ్ వై. షెర్పా**

**ఐఆర్ఎస్**

**సభ్య కార్యదర్శి,**

**ఎన్‌సిటిఇ,**

**న్యూఢిల్లీ**

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయాలు | పుట సంఖ్య |
|---|---|---|
| **1.** | **పరిచయం** | **1** |
| **2.** | **బోధన: ఒక వృత్తి** | **3** |
| **2.1** | ఒక వృత్తిగా బోధన | 3 |
| **2.2** | వృత్తి ప్రమాణాల అవగాహన | 5 |
| **2.3** | ఉపాధ్యాయ, బోధనా వృత్తి ప్రమాణాల ప్రాముఖ్యత | 5 |
| **3.** | **జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి)** | **7** |
| **3.1** | ఎన్‌పిఎస్‌టి ఔచిత్యం | 7 |
| **3.2** | ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు | 9 |
| **3.3** | సామర్థ్య పెరుగుదల - అభివృద్ధి | 12 |
| **3.4** | జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు | 13 |
| **4.** | **జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి) రూపురేఖాచట్రం** | **14** |
| **4.1** | ప్రమాణం 1: ప్రధాన విలువలు – నైతికత | 14 |
| **4.2** | ప్రమాణం 2: జ్ఞానం - అభ్యాసం | 14 |
| **4.3** | ప్రమాణం 3: వృత్తిపరమైన పెరుగుదల - అభివృద్ధి | 15 |

| | | |
|---|---|---|
| **5.** | **అమలు** | **26** |
| **5.1** | కార్యచరణ ప్రణాళిక | 26 |
| **5.2** | వర్తింపు | 27 |
| **5.3** | క్రమానుగత సమీక్ష | 27 |
| **6.** | **ఎస్‌పిఎస్‌టి రూపం ఆధారంగా మదింపు ఉపకరణాలు (సూచనాత్మకం)** | **28** |
| **7.** | **ఎస్‌పిఎస్‌టి పై (ఎస్‌సిటిక్యూ) కోసం డిజిటల్ అవస్థాపన ప్రణాళిక** | **41** |
| **8.** | **దృష్టాంతాల జాబితా** | **44** |
| **9.** | **సంక్షిప్తాక్షరాలు** | **45** |
| **10.** | **గ్రంథపట్టిక** | **46** |
| **11.** | **ఎస్‌పిఎస్‌టి  నిపుణుల కమిటీ** | **47** |

# 1. పరిచయం

జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపి 2020) భారతదేశంలో విద్యా వ్యవస్థలో ప్రాథమిక సంస్కరణలకు ఉపాధ్యాయుడిని కేంద్రంగా ఉంచుతుంది. విద్య అనేది ప్రతి పౌరుడి జీవితాన్ని ప్రభావితం చేసే ఒక నిరంతర ప్రక్రియ. ఆ ప్రక్రియలో ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తాడు. ఉపాధ్యాయులకు జాతీయ వృత్తి ప్రమాణాలు(ఎన్‌పిఎస్‌టి), విద్యార్థులందరూ ఉత్తమమైన విద్యను సాధ్యమైనంత వరకూ సమానంగా పొందేలా చూడాలనే ఎన్ఈపి 2020 లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తుంది. ఉపాధ్యాయులందరూ ఉత్సాహంగా, సంకల్ప బలంతో, అత్యంత అర్హతతో, పరిపూర్ణ సన్నద్ధతతో, అన్ని స్థాయిలలోని పాఠశాల విద్య అభ్యాసకులందరికీ బోధించడానికి సన్నద్ధంగా ఉండేలా ఎన్‌పిఎస్‌టిహామీ ఇస్తుంది. అందువల్ల, అత్యంత ప్రతిభావంతులను బోధనా వృత్తికి ఆకర్షించడం అనేది ఇప్పటి ఆవశ్యకత.

ఎన్‌పిఎస్‌టి ఉద్యోగం తాలూకు వివిధ దశల్లో ఉపాధ్యాయుల యోగ్యతలను గుర్తించేందుకు వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా ఇది ఉపాధ్యాయులందరి సంసిద్ధత, ఆచరణ, పనితీరు మెరుగుదలపై దృష్టిని సారిస్తుంది. ప్రమాణాలు, తత్సంబంధ విధానాలు జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020 ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా వుంటాయి. అవి విద్యా విధానానికి మార్గదర్శకంగా ఉంటూ ఎన్ ఈ పి 2020 దృశ్య విధానపరమైన అంశాలకు మద్దతుగా నిలిచి అందరికీ నాణ్యమైన విద్యను అందిస్తాయి. అలాగే, సేవకు ముందు (ప్రీ సర్వీస్) ఉపాధ్యాయ విద్యా కార్యక్రమ రూపకల్పనకు, ఉపాధ్యాయ వృత్తి నిర్వహణ అంశాలను నిర్ణయించడంలో కూడా ఎన్ పి ఎస్ టి దోహదపడుతుంది.

ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చేసిన కృషికి విద్యార్థులు ప్రతిఫలం పొందుతారు. వివిధ కెరీర్ దశలలో ఉపాధ్యాయులకు వృత్తి ప్రమాణాలు వివిధ స్థాయిలలో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయుల నుండి ఏమి ఆశించబడుతుందో, అలాగే ప్రతి ఒక్కరికి ఉండాల్సిన సామర్థ్యాలేమిటో వివరిస్తాయి. వ్యవస్థ సమర్థత తాలూకు కఠినమైన అనుభావిక విశ్లేషణ ఆధారంగా 2030లో జాతీయ స్థాయిలోనూ ప్రతి పదేళ్లకు ఒకసారి వృత్తిపరమైన ప్రమాణాలు సమీక్షించడం, సవరించడం జరుగుతుంటుంది.

జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి (ఎన్‌సిటిఇ) అనేది 1993 జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి చట్టం (ఎన్‌సిటిఇ యాక్ట్) ద్వారా రూపొందించబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. దేశవ్యాప్తంగా సర్వీసుకు - ముందు, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల ప్రణాళికాబద్ధమైన సమన్వయంతో ఇది తప్పనిసరి చేయబడింది. విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు 2021 బడ్జెట్లో ఎన్‌సిటిఇ ప్రతిని ప్రకటించి ఈ పనిని చేపట్టే బాధ్యతని అప్పగించారు. ఎన్‌పిఎస్‌టిలోని వివిధ అంశాలపై భాగస్వామ్యుల నుండి వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. పత్రాన్ని సిద్ధం చేయడం కోసం దిగువ నుంచి పైకి విధానంలో సూచనలు ఆహ్వానించడానికి ఏప్రిల్ 2021లో MyNEP2020 వెబ్ సైట్ లో డిజిటల్ సంప్రదింపుల ద్వారా ప్రాథమిక పరిశోధన నిర్వహించబడింది. ఆ తర్వాత ప్రశ్నావళి ద్వారా వివిధ క్షేత్రాలలో

ఎంచుకున్న లక్షిత ప్రేక్షకుల నిర్దిష్ట వ్యాఖ్యలను /సూచనలను ఆహ్వానించడానికి ద్వితీయ పరిశోధన నిర్వహించబడింది. అంతర్జాతీయ అత్యుత్తమ పద్ధతులను ప్రమాణాలుగా రూపొందించడానికి నాలుగు దేశాల ఎన్‌పిఎస్‌టి పత్రాల తులనాత్మక అధ్యయనంపై నివేదిక తయారు చేయబడింది. నిపుణుల కమిటీ చేసిన అనేక చర్చలు, పునర్విమర్శల ద్వారా, ఎన్‌పిఎస్‌టిపై ప్రాథమిక ముసాయిదాను అభివృద్ధి పరచి 17 నవంబర్ 2021న MyGov అనే ఎన్‌సిటిఇ వెబ్‌సైట్ లో ప్రజల సలహాలకోసం పొందుపరచబడింది. అదేసమయంలో ఎన్‌పిఎస్‌టి ప్రాథమిక ముసాయిదాపై దేశవ్యాప్తంగా క్రింది స్థాయి కార్యకర్తల నుండి సలహాలు/ఆలోచనలను సేకరించేందుకు విద్యావేత్తలు, విద్యా నిర్వాహకులు, ఉపాధ్యాయుల అధ్యాపకులు, విభాగాల అధిపతులు, SCERTలు, DIETలు, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ/ ప్రైవేట్ రంగ ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వాములతో 15 సార్లు బహిరంగ స్థాయి చర్చలను నిర్వహించడం జరిగింది.

అదే సమయంలో, ప్రాథమిక ముసాయిదాలోని వివరణలపై సలహాల కోసం, మదింపు చేయడం కోసం, అలాగే ఉపకరణాల /పద్ధతులపై సూచనలను పొందడం కోసం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులతో, DIETలు, SCERTలతో 5 అంతర్గత సంప్రదింపులు జరిగాయి. ఎన్‌పిఎస్‌టి పత్రంలో పేర్కొన్న సామర్థ్యాలు మూడవ స్థాయి పరిశోధన అయినందున, ఎన్‌పిఎస్‌టిపై తుది ముసాయిదాను సిద్ధం చేయడానికి భాగస్వాముల సలహాలు/సూచనలు ఉపయోగించి, ఎన్‌పిఎస్‌టి కోసం 29 మార్చి 2022న ఏర్పాటు చేయబడిన కమిటీ ముందు ఉంచబడ్డాయి. ఇది క్షేత్ర స్థాయి పరిశీలనగా ఆమోదించబడింది. ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం అమలు, ప్రభావ మూల్యాంకనం దేశవ్యాప్తంగా 1175 మంది ఉపాధ్యాయులతో 75 కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల్లో (25 కేవీఎస్ + 25 ఎన్ వీ ఎస్ + 25 సి బి ఎస్ ఇ) ప్రయోగాత్మకంగా నిర్వహించబడింది.

ఎన్ఈపి 2020 పేరా 5.20 లో ఊహించిన విధంగా ఉపాధ్యాయుల కోసం జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి), అభ్యాసకులందరికీ అత్యంత నాణ్యమైన విద్యను సమానంగా అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల విద్యకు సంబంధించి ఎన్ఈపి 2020 ఆదేశాన్ని సాధించడానికి ఎన్‌పిఎస్‌టి పై మార్గదర్శక పత్రం అభివృద్ధి చేయబడింది, ఇందులో విద్యార్థులందరికీ ఉత్సాహపూరితమైన, ప్రేరేపిత, అధిక అర్హత కలిగిన, వృత్తిపరంగా శిక్షణ పొందిన, బాగా సన్నద్ధమైన ఉపాధ్యాయులు బోధిస్తారు. ఉపాధ్యాయ వృత్తి నిర్వహణ, ఇతర గుర్తింపుల తాలూకు అన్ని అంశాలను నిర్ణయించడం దీని లక్ష్యం. ఇది నాణ్యతా ప్రకటన, వివిధ దశల్లో/స్థాయిలలో ఉపాధ్యాయుల సామర్థ్యాలను నిర్వచిస్తుంది.

జాతీయ ఉపాధ్యాయ నాణ్యత కేంద్రం (ఎన్ సిటిక్యూ) అనే డిజిటల్ మాధ్యమం ఎన్‌సిటిఇలో ఏర్పాటు చేశారు. ఇది ఎన్‌పిఎస్‌టి కార్యాచరణకు బాధ్యత వహించే జాతీయ భాండాగారాన్ని కలిగి ఉంటుంది. మరింత మంది ఉపాధ్యాయుల/ఏజెన్సీల తయారీ కోసం, భాగస్వాముల/అమలుచేసే ఏజెన్సీల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం చేపడుతుంది.

నూతన పాఠశాల విద్యా పద్ధతి (5+3+3+4) ప్రకారం ఉపాధ్యాయులు ఆశించిన నైపుణ్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ప్రమాణాలను అవలంబించవచ్చు, సంస్థలు వాటిని అమలు చేయవచ్చు

# 2. బోధన: ఒక వృత్తి

## 2.1 ఒక వృత్తిగా బోధన

ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతమైన వృత్తులలో బోధనా వృత్తి ఒకటిగా పరిగణించబడుతోంది. ఈ వృత్తి సామాజిక పురోగతితో ముడిపడివుంటుంది. ప్రాచీన కాలంలో ఉపాధ్యాయుడు సమాజంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తి. చాలా మంది విద్యావంతులు ఈ వృత్తిలోకి ప్రవేశించేందుకు అనుమతించబడేవారు. విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులు కేంద్ర బిందువులుగా వుండేవారు. ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలని, నైతిక విలువలని విద్యార్థులకు నేర్పించాల్సి వుంటుంది. విద్యా వ్యవస్థలో పరిణామాలు, మారుతున్న ఉపాధ్యాయుల పాత్ర, మెరుగవుతున్న ఉపాధ్యాయుల నాణ్యత వల్ల నిలకడతో కూడిన దేశ నిర్మాణం లో వారి ప్రాధాన్యత ఏంతో కీలకంగా మారింది. సామాజిక చర్య, సామాజిక విచారణ తాలూకు రూపంగా బోధన అనేది ఒక లోతైన నైతికపరమైన, ప్రామాణిక అభ్యాసం. ఇందులో నిపుణులు చేయవలసినవి:

- పిల్లల పట్ల శ్రద్ధ వహించడం, వారితో ఉండేందుకు ఇష్టపడడం, విద్యార్థుల వైవిధ్యాన్ని గౌరవించడం, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ సందర్భాలలో పిల్లలను అర్థం చేసుకోవడం, వారి అవసరాలు , సమస్యల పట్ల సున్నితత్వాన్ని కలిగివుండడం, పిల్లలందరినీ సమానంగా చూడడం.
- పిల్లలను జ్ఞానానికి నిష్క్రియ స్వీకర్తలుగా భావించకుండా, అర్థాన్ని నిర్మించడానికి వారి సహజ ప్రవృత్తిని పెంపొందించి, బట్టీ పట్టడాన్ని నిరుత్సాహపరచి, అభ్యాసాన్ని ఆనందవంతంగా, పాల్గొనే విధంగానూ అర్థవంతమైనదిగాను చేయడం.
- పాఠ్యాంశాలను, పాఠ్యపుస్తకాలను విమర్శనాత్మకంగా పరిశీలించి, స్థానిక అవసరాలకు తగిన పాఠ్యాంశాలను సందర్భోచితంగా మార్చడం.
- పాఠ్యాంశాల్లో పొందుపరిచిన జ్ఞానాన్ని ఇతరులు ఇచ్చినదిగా పరిగణించకపోవడం.
- విద్యార్థి-కేంద్రీకృత, కార్యాచరణ-ఆధారిత, పాల్గొనే అవకాశం వున్న అభ్యసన అనుభవాలను - ఆట, పథకాలు, చర్చ, సంభాషణ, పరిశీలన, సందర్శనల ద్వారా వారి అభ్యసనాన్ని ప్రతిబింబించేలా నేర్చుకునేటట్టు నిర్వహించడం.
- తరగతి గదిలోని వైవిధ్యాలకు ప్రతిస్పందిస్తూ, అభ్యాసకుల సామాజిక, వ్యక్తిగత వాస్తవికతలతో అభ్యసనాన్ని ఏకీకృతం చేయడం.
- శాంతి విలువలు, ప్రజాస్వామ్య జీవన విధానం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, లౌకికవాదం, సామాజిక పునర్నిర్మాణం పట్ల ఉత్సాహాన్ని పెంపొందించడం.

భాగస్వాముల మధ్య చర్చల ద్వారా ప్రమాణాలను స్పష్టం చేసి ఏకాభిప్రాయాన్ని చేరుకోవడం ఈ కిందివాటికి దారితీస్తుంది:

- మంచి బోధన లక్షణాలకు గొప్పతరమైన స్పష్టత, నిబద్ధత.
- మంచి బోధనకు దోహదపడే, మద్దతునిచ్చే సందర్భోచిత అంశాలను అర్థం చేసుకోవడం.
- ఉపాధ్యాయులు తమ వృత్తి ఆచరణ తాలూకు ముఖ్యాంశాలను వివరించి, తిరిగి చెప్పాలి. తరగతి గదులకు అభ్యాసక- కేంద్రీకృతంగానూ, తమను తాము ప్రతిఫలించుకునే విధానాన్ని సూచించాలి.
- ఉపాధ్యాయులకు, మంచి బోధనకు, వారి కెరీర్ ఎదుగుదలకు మద్దతు నిచ్చేందుకు గాను పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టంను), ఎకో సిస్టంను రూపకల్పన చేయడాన్ని బాగా అవగతం చేసుకుని, నిర్వహించాలి.

విద్యా హక్కు (RTE) చట్టం, 2009 ఉపాధ్యాయుల నుండి ఆశించే అంశాలను, బోధనా నాణ్యతను నిర్ధారిస్తుంది. ఇది పాఠశాలలో పిల్లలకు విద్య ద్వారా సాధికారతకు అందించే సానుకూల విద్యా అనుభవాలను కలిగి ఉంటుంది. విద్యా హక్కుచట్టం 2009లో ప్రతిపాదించినట్టుగా, బోధన: [**సెక్షన్ 29/2, RTE చట్టం 2009**] ఈ కింది విధంగా ఉండాలి:

- ప్రజాస్వామ్య, న్యాయమైన, శాంతియుత సమాజాన్ని ప్రోత్సహించడానికి భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన విలువలకు అనుగుణంగా ఉండాలి.
- అభ్యసనకుని సమగ్ర అభివృద్ధికి దారి తీయాలి.
- విద్యార్థికి వున్న జ్ఞానం, సామర్థ్యం, ప్రతిభను పెంచాలి.
- విద్యార్థి శారీరక, మానసిక సామర్థ్యాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలి.
- పిల్లలలకు స్నేహపూర్వకమైన, శిశు-కేంద్రీకృత పద్ధతిలో కార్యకలాపాలు, ఆవిష్కరణ, అన్వేషణల ద్వారా నేర్చుకోవడానికి సహాయపడాలి.
- విద్యార్థి మాతృభాషలో సాధ్యమైనంత మేరకు, ఆచరణీయమైనంత వరకు బోధన జరగాలి.
- అభ్యసన అనేది ఎలాంటి భయం, గాయం, ఆందోళన లేకుండా జరిగాలి, విద్యార్థి స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు సహాయం చేయాలి.
- అవగాహన, సామర్థ్యం, ఈ రెండింటి నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని కలిగి ఉండాలి.

ఈ విధంగా, పిల్లలు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి దోహదపడాలి.

భారత రాజ్యాంగం అట్టడుగు వర్గాలు, భాషాపర, సాంస్కృతిక పర అల్పసంఖ్యాక సమూహాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు విద్యను అందజేయడానికి ప్రత్యేక కృషి అవసరంపై దృష్టి పెట్టింది.

విద్యా హక్కు చట్టం, అలాగే ఎన్ఈపి 2020 విద్యా దృక్పథం పాఠశాలలోని అన్ని స్థాయిల తరగతి గదులలో సమ్మిళిత విద్య గురించి, వైవిధ్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాయి.

ఎన్ఈపి 2020 ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు ప్రతిస్పందించాల్సిన నిర్దిష్ట సవాళ్ల పట్ల (విధాన సూత్రాలు) దృష్టిని కేంద్రీకరించింది.

- అభ్యసన బట్టీ పట్టే పద్ధతి నుండి ఉన్నత స్థాయి ఆలోచన వైపు, విమర్శనాత్మక ఆలోచన వైపు, అడిగి

తెలుసుకోవడం వైపు, 21వ శతాబ్దపు నైపుణ్యాల వైపునకు మార్చండి.

- అభ్యసన బహుశాస్త్ర విషయాల, అనుభవపూర్వకంగా, ప్రయోగాత్మకంగా జరగాలి.
- బహుభాషావాదం.

స్వదేశీ విజ్ఞానాన వారసత్వానికి విలువ నిచ్చి దానిని ఏకీకృతం చేయడానికి విద్యార్థులకు వీలు కల్పించాలి

## 2.2 వృత్తి ప్రమాణాల అవగాహన

ప్రమాణాలు' అనే పదం వివిధ సందర్భాలలో, దేశాలలో విభిన్న అర్థాలతో నిర్వచించబడింది. ప్రమాణాలు అనేవి వృత్తిలో అత్యంత విలువైనవి. వీటిని సాధారణంగా అభ్యసన లేదా అభ్యసన పరంగా సాధించడానికి అత్యంత కావాల్సిన వాటిని వివరించడానికి, తెలియపరచడానికి ఉపయోగిస్తారు. అభ్యసన సందర్భంలో, ప్రమాణాలు అభ్యసన కొలతలుగా నిర్వచించబడతాయి, కానీ వృత్తిపరమైన సందర్భంలో, ప్రమాణాలు సమర్థత కొలతలుగా నిర్వచించబడతాయి. అనగా, ఒక నిర్దిష్ట వృత్తి క్షేత్రంలో సమర్థులుగా పరిగణించబడటానికి ఎవరైనా తెలుసుకోవలసినవి చేయగలిగినవి. మరో మాటలో చెప్పాలంటే, నాణ్యమైన పనితీరు కోసం సమర్థతగా పరిగణించబడే ఒక పనితీరును ప్రమాణాలు కొలమానంగా ఉపయోగించబడతాయి. ప్రమాణాలు అంటే వృత్తిలో ఏది విలువైనదో, నాణ్యమైన అభ్యసన అంటే ఏమిటో అంతర్లీనంగా భావించి నాణ్యమైన బోధన అంటే ఏమిటో ప్రతిబింబించేవి. ఉపాధ్యాయులు ఏమి తెలుసుకోవాలి, నమ్మాలి, ఏమి చేయగలరు అనేదానికి ఈ విలువలు ఏమి చేస్తాయో ఈ ప్రమాణాలు రూపొందిస్తాయి.

## 2.3 ఉపాధ్యాయ - బోధనా వృత్తి ప్రమాణాల ప్రాముఖ్యత

సముచితమైన బోధన, ఉపాధ్యాయుల లక్షణాలు అనేక విధాన పత్రాలలో స్పష్టంగా లేదా అవ్యక్తంగా కనిపిస్తాయి. ఈ ఆలోచనలు విద్యాభివృద్ధికి కేంద్ర ప్రాయోజిత మిషన్లు అంటే సర్వశిక్షా అభియాన్ (SSA) ప్రారంభంతో, సర్వీసులో విద్య, శిక్షణా లక్ష్యాలను తెలియజేసాయి. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ పాఠ్య ప్రణాళిక రూపురేఖాచట్రం (NCFTE, 2009)లో నిర్దేశించిన మార్గదర్శకాలలో ఈ ఆలోచనలు అంతర్లీనంగా ఉన్నాయి. ఎన్ఈపి 2020లో సిఫార్సు చేసిన విధంగా సర్వీసు పూర్వ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల కోసం పాఠ్యప్రణాళిక రూపురేఖను అభివృద్ధి, రూపకల్పన జరిగింది.

ఎన్ఈపి 2020 వృత్తిపరమైన ప్రమాణాలు వృత్తిని సృష్టించి, స్థాపించాలని ప్రతిపాదిస్తుంది. ఇవి జవాబుదారీతనం, పర్యవేక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి, ప్రతి దశలో అభివృద్ధి మార్గాలు, చలనశీలతతో ముడిపడి ఉంటాయి. ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు ఈ కింది వాటికి వీలు కల్పిస్తాయి:

- ఉపాధ్యాయుని పని స్వభావాన్ని నిర్వచించడం
- పనిచేయగల, సేవా పరిస్థితులను సృష్టించడం
- ఉపాధ్యాయుల విద్యా కార్యక్రమాలను తిరిగి ఆవిష్కరించడం
- ఉపాధ్యాయుల నమోదు
- జీవితకాల అభ్యసన ఇంకా అభివృద్ధిని ప్రోత్సహించడం
- ఉపాధ్యాయ అర్హతలో ఏకరూపత, చలనశీలతను ఏర్పరచడం

- ఉపాధ్యాయుల నాణ్యతను మూల్యాంకనం చేయడం
- ఉపాధ్యాయుల ప్రేరణకు మద్దతు ఇవ్వడం
- ఉపాధ్యాయుల జవాబుదారీతనం/ విధులను నిర్ధారించడం

ప్రమాణాల అంశాలకు ప్రాధాన్యత వాటి నిర్దిష్ట ఉపయోగం ఆధారంగా మారవచ్చు; అయితే, ఉపాధ్యాయులు వృత్తిగా బోధనకు సంబంధించిన విభిన్న విషయాలలో విధానాలలో పొందిక ఉండేలా ఒక సాధారణ ప్రమాణాల సమితి నిర్ధారిస్తుంది.

# 3. జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి)

జ్ఞానంలో భారతదేశం మార్పులకు గురవుతోంది. అందువల్ల, 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థను పునరుద్ధరించడం చాలా ముఖ్యం. భారతదేశ ఎన్ఈపి 2020 అనేది 21వ శతాబ్దపు మొదటి విద్యా విధానం. ఇది మన దేశంలో అనేక అభివృద్ధి చెందుతున్న ఆవశ్యకతలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉపాధ్యాయులు మన పిల్లల భవిష్యత్తును, తద్వారా మన దేశ భవిష్యత్తును రూపొందిస్తారు. అందరికీ సంపూర్ణ, నాణ్యమైన విద్య అనే లక్ష్యాన్ని సాధించడానికి, ఎన్ఈపి 2020 ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి, అన్ని సంస్కరణలకు ఉపాధ్యాయులను కేంద్రబిందువుగా ఉంచింది. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించడానికి ఉత్తమమైన, తెలివైన వారిని ప్రోత్సహించడం, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం, వారి పనిని వీలైనంత సమర్థవంతంగా చేయడంలో వారికి సహాయం చేస్తుంది.

## 3.1 ఎన్‌పిఎస్‌టి ఔచిత్యం

"జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలిని పునర్వ్యవస్థరీకించి, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ సెట్టింగ్స్ బాడీ (పిఎస్ఎస్ బి) అన్న కొత్త పేరుతో జనరల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (జిఇసి) ఆధ్వర్యంలో - ఎన్ సిఇఆర్ టి, ఎస్ సిఇఆర్ టిలను; అన్ని స్థాయిల, అన్ని ప్రాంతాల ఉపాధ్యాయులను; ఉపాధ్యాయులను తయారుచేసే నైపుణ్య సంస్థలను; వృత్తి విద్య నైపుణ్య సంస్థలను, ఉన్నత విద్యా సంస్థలను సంప్రదించి 2022 నాటికి ఒక మార్గదర్శక పత్రాన్ని రూపొందిస్తుంది. నైపుణ్య స్థాయిల్లో ఉపాధ్యాయులు ఎలాంటి పాత్ర పోషించాలని ఆశించడం జరుగుతోందో ఆ అంశాలను, ఆస్థాయికి కావలసిన నైపుణ్యాలను ఈ ప్రమాణాలలో పొందుపరచడం జరుగుతుంది. పనితీరును మదింపు చేసేందుకు తగిన ప్రమాణాలు కూడా ఇందులో ఉంటాయి; ప్రతి దశలో నిర్ణీత కాలవ్యవధి ప్రకారం వాటిని చేపడతారు. సర్వీసు పూర్వ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను కూడా ఎన్ పి ఎస్ టి రూపొందిస్తుంది. ఆ తర్వాత రాష్ట్రాలు స్వీకరించి ఉపాధ్యాయ వృత్తి నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను - వృత్తిపర అభివృద్ధి కృషి, వేతన పెరుగుదలలు, పదోన్నతులు, ఇతర గుర్తింపులతో సహా నిర్ధారిస్తాయి. పదోన్నతులు, వేతన పెరుగుదలలు పదవీ కాలం నిడివిని లేదా సీనియారిటీని కాకుండా కేవలం నివేదికల ప్రతిపాదికనే జరుగుతాయి. వృత్తిపరమైన ప్రమాణాలను 2030 నాటికి సమీక్షించి సవరించడం జరుగుతుంది; ఆ తరువాత ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఈ విధానపు సామర్థ్యాన్ని వాస్తవిక విశ్లేషణ చేయడం జరుగుతుంది". [పేరా 5.20, ఎన్ఈపి 2020].




చిత్రం. 1 ఉపాధ్యాయుల సంసిద్ధతపై దృష్టాంతం

**3.1.1 ఉపాధ్యాయ విద్య:** ఎన్‌ఈపి 2020లో సంకల్పించిన విధంగా 4- సంవత్సరాలు, 2- సంవత్సరాలు, 1- సంవత్సర B.Ed. సేవకు పూర్వ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల రూపకల్పనను ఎన్‌పిఎస్‌టి చేస్తుంది.

**3.1.2 ఉపాధ్యాయపాత్ర నిర్వహణ:** ప్రమాణాలు వివిధ స్థాయిల నైపుణ్యం/దశలో ఉపాధ్యాయుని నుంచి ఆశించే అంశాలను, ఆ దశకు అవసరమైన సామర్థ్యాలను తెలియజేస్తాయి. ప్రతి దశకు, ఎన్‌పిఎస్‌టి పనితీరు మదింపు కోసం ప్రమాణాలను కలిగి ఉంటుంది.

**3.1.3 ఉపాధ్యాయ వృత్తి నిర్వహణ:** పదవీకాలం, వృత్తిపరమైన అభివృద్ధి ప్రయత్నాలు, జీతం పెంపుదల, పదోన్నతులు, ఇతర గుర్తింపులతో సహా ఉపాధ్యాయ వృత్తి నిర్వహణలోని ఇతర అంశాలు.

**3.1.4 ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధి:** ఉపాధ్యాయులకు స్వయం-అభివృద్ధి కోసం, వారి వృత్తులలో తాజా ఆవిష్కరణలు, పురోగతిని తెలుసుకోవడానికి నిరంతర అవకాశాలు ఇవ్వబడతాయి.

ఎన్‌ఈపి 2020 ప్రకారం, ఉపాధ్యాయ సంసిద్ధత అనేది బహుశాస్త్ర విషయ దృక్కోణాలు, జ్ఞానం, స్వభావాలు, విలువలను ఏర్పరచడం, ఉత్తమ సలహాదారుల కింద అభ్యసనాన్ని అభివృద్ధి చేయడం వంటి కార్యాచరణ. దీనికి ఉపాధ్యాయులు భారతీయ విలువలు, భాషలు, జ్ఞానం, నైతికత, సంప్రదాయాలపై ఆధారపడిన విద్య, బోధనా శాస్త్రంలో తాజా పురోగతులలో బాగా ప్రావీణ్యతను కలిగి ఉండటం అవసరం. ఎన్‌పిఎస్‌టి అనేది బోధనా నాణ్యతను ఏర్పరుస్తుంది. భారతదేశంలోని విద్యార్థుల విద్యా ఫలితాలను మెరుగుపరచడానికి ఏమి అవసరమో ప్రకటిస్తుంది. ఈ ప్రమాణాలు వృత్తిలోని వివిధ దశలలో నైపుణ్యం విషయంలో వివిధ స్థాయిలలో ఉపాధ్యాయుని పాత్ర అంచనాలను నిర్వచించే మార్గదర్శకాలు. ప్రభావవంతమైన బోధన ఎలా ఉంటుందో, 21వ శతాబ్దపు

పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రతి దశలో ఉపాధ్యాయునిగా ఎలాంటి సామర్థ్యాలు అవసరమో కూడా ఈ ప్రమాణాలు నిర్వచిస్తాయి.

## 3.2 ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు

ఉపాధ్యాయుల వృత్తిపరమైన ప్రమాణాల చట్రం (ఫ్రేమ్‌వర్క్), మంచి ఉపాధ్యాయుల లక్షణాలు, మంచి బోధనకు సంబంధించి వ్యక్తమైన, అవ్యక్తమైన అభివ్యక్తాలపై ఆధారపడి ఉంటుంది. అదనంగా, ఇది భారతదేశంలో బోధన, ఉపాధ్యాయ నిర్మాణంపైన పరిశోధనా దృష్టిని పెడుతుంది.ఇంకా ఇలాంటి సందర్భంలోనే ఉపాధ్యాయులు, బోధన నాణ్యతను నిర్వచించడానికీ మూల్యాంకనం చేయడానికి రూపురేఖాత్మక కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తుంది.

**అ) సామర్థ్యం**

ఉపాధ్యాయుల కోసం వృత్తిపరమైన ప్రమాణాలను రూపొందించడంలో, ఉపాధ్యాయ వృత్తికి అవసరమైనవిగా గుర్తించబడిన సామర్థ్యాల కోసం ఒక ముఖ్య సమూహం ప్రమాణాలపై ఉంటుంది. సమర్థత అంటే, ఒక నిర్దిష్ట క్షేత్రంలో సమర్థవంతమైన, మూర్తీభవించిన మానవ చర్యకు దారితీసే జ్ఞానం, నైపుణ్యాలు, అవగాహన, విలువలు, వైఖరులు, ఇంకా కోరికల కలయిక అని అర్థం.

**ఆ) క్షేత్రా లు**

ఉపాధ్యాయుల జ్ఞానం, బోధనా అభ్యసన (భోదనకి ముందు, బోధనా కాలంలో, భోదనకి తరవాత) పరస్పర సంబంధం ఉన్న క్షేత్రాలు, నమ్మకాలు, నైపుణ్యాలు, వ్యక్తీకరణ సామర్థ్యాలు, వృత్తిపరమైన గుర్తింపు, నైతికత, విలువలు, స్వభావాలకు సంబంధించినవి. కింది మూడు క్షేత్రాలు ప్రమాణాలుగా గుర్తించబడ్డాయి:

1. ప్రధాన విలువలు - నైతికత
2. జ్ఞానం - సాధన
3. వృత్తిపరమైన పెరుగుదల - అభివృద్ధి

**ఇ) ఉపాధ్యాయుని ఆకృతిచిత్రణ**

సాధ్యమైనంతవరకు, మంచి బోధనలో పెరుగుదల, పురోగతి స్వభావాన్ని సూచించడానికి బోధనలో నైపుణ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి చేయడం అనే ఆలోచన రూపొందించబడింది. అభివృద్ధి, పెరుగుదల కోసం ఆకాంక్ష, మార్గాలు రెండింటినీ ఏర్పాటు చేయడం ద్వారా ఉన్నత ప్రమాణాలను అందుకుంటారు. కింది మూడు స్థాయిలు, పాఠశాల, సబ్జెక్ట్ బోధనలోని వివిధ దశలలో అన్ని క్షేత్రాలకు, బోధనా సామర్థ్యాలకు వర్తిస్తాయి. ఈ స్థాయిలు, వాటి వివరణలు ఉపాధ్యాయులు ఏమి చేయగలరు, ఇంకా వారు మరింత అభివృద్ధి చెందగల రంగాల గురించి ఒక దృక్పథాన్ని రూపొందించడానికి మార్గాలుగా ఉపయోగించాలి. కింది స్థాయిలలో వారు సంపాదించిన సామర్థ్యాల సాక్ష్యాల ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడంలో కూడా ఇది సహాయపడుతుంది:

1. ప్రావీణ్య (ఉపాధ్యాయుడు)
2. ఉన్నత (ఉపాధ్యాయుడు)
3. నిపుణ (ఉపాధ్యాయుడు)

ఎన్‌పిఎస్‌టి అనేది మార్గదర్శక పత్రం. ఇది అధిక-నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయడంలో పాలుపంచుకునే భాగస్వాములందరికి సహాయపడుతుంది. ఉపాధ్యాయులుగా మారాలనే నిర్ణయం నుండి వారి బోధనా ప్రయాణాన్ని పూర్తి చేసే వరకు ఇది ఉపాధ్యాయులకు స్పష్టమైన నైపుణ్యాల మార్గాన్ని అందిస్తుంది. నాణ్యమైన ఉపాధ్యాయులను రూపొందించడానికి ఉపాధ్యాయ విద్యా సంస్థలకు మార్గనిర్దేశం చేస్తుంది. బోధనా ఆకృతిచిత్రణ లో నిర్దిష్ట దశకు చేరుకోవడానికి ముందుగా అవసరమైన సామర్థ్యాలు వర్గీకరించబడ్డాయి; ప్రమాణాలు నిర్వచించబడ్డాయి. ఒక ఉపాధ్యాయుడు నైపుణ్యాలను పొందడం ద్వారా, వృత్తి లక్ష్య దశకు చేరుకోవడానికి అవసరమైన సామర్థ్యాలను పొందుతాడు.

ఒక దశలో వున్న ప్రమాణాలను చేరిన తర్వాత, ఉపాధ్యాయులు ధృవీకరించబడతారు. అధికారికంగా ఆ దశకు పురోగమిస్తారు. ఉపాధ్యాయులు బోధన అభ్యసనలో సంపాదించిన సామర్థ్యాలను వర్తింపజేయాలి; తదుపరి దశ కోసం సామర్థ్యాలపై పని చేయడం ప్రారంభించాలి. ఉపాధ్యాయ విద్య కార్యక్రమం (TEP)లో ఒక వ్యక్తి ప్రవేశించిన మొదటి రోజు నుండి విజయవంతమైన ఉపాధ్యాయ వృత్తికి సిద్ధమయ్యే ప్రయాణం ప్రారంభం అవుతుంది. ఉపాధ్యాయ వృత్తికి సిద్ధమవుతున్నప్పుడు విద్యార్థిగా వున్న ఉపాధ్యాయుడు ప్రారంభ దశలో పొందవలసిన సామర్థ్యాలను ఎన్‌పిఎస్‌టి వివరిస్తుంది. అందువల్ల, కాబోయే ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ వృత్తిలో చేరాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు ఎన్‌సిటిఇ గుర్తింపు పొందిన TEIలలో నమోదు చేయబడతారు. ఉపాధ్యాయ వృత్తిలో మొదటి దశకు చేరుకోవడానికి అవసరమైన సామర్థ్యాల ఆధారంగా రూపొందించబడిన పాఠ్యాంశాలపై సంస్థ విద్యార్థిగా వున్న ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తుంది. ఈ ప్రమాణాలు పాఠ్యప్రణాళిక ప్రణాళిక ఇంకా అమలులో సర్వీసు పూర్వ ఉపాధ్యాయ సంస్థలు పాటించాల్సిన కనీస ప్రమాణాలు. విద్యార్థిగా వున్న ఉపాధ్యాయుడు వారి ప్రారంభ ఉపాధ్యాయ శిక్షణలో నిరంతర అభ్యసన, మార్గదర్శకుని సహాయం ద్వారా బోధన, అభ్యసన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు, వైఖరులను అభివృద్ధి చేస్తారు.

ఎన్‌ఈపి 2020 ప్రకారం ప్రతి పాఠశాల దశకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TET), ఒక విద్యార్థిగా వున్న ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించడానికి ముందస్తు అవసరం. అందువల్ల, TET అటువంటి అభ్యర్థులను గుర్తించి, వారి సామర్థ్యాల పరిధిని వారి TET ఆకృతిచిత్రణ తెలియజేస్తుంది. కొత్త ఉపాధ్యాయుడు అధ్యాపక వృత్తిలో స్థిరపడిన తర్వాత, అతను/ఆమె ఎన్‌పిఎస్‌టి ఆధారిత వృత్తి దశకు సిద్ధమయ్యే దిశగా మార్గనిర్దేశం చేయబడతారు. ఉపాధ్యాయుని సామర్థ్యాలు వృత్తి కోసం ఆమోదించబడిన ప్రమాణాలలో సాధించిన స్థాయిని సూచించే పనితీరు సూచికల (PI) ద్వారా నిర్ణయించబడతాయి. దశల వారీగా సామర్థ్యాలను పొందేందుకు కనీస కాల వ్యవధి ఐదు సంవత్సరాలు. ఉపాధ్యాయుని నాణ్యత హామీ, పనితీరు సూచికలు నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ (NMM) కార్యక్రమంతో అనుసంధానించబడి ఉంటాయి, అత్యుత్తమ ఉపాధ్యాయులను మార్గదర్శకుల సమూహంలో చేర్చవచ్చు.

ఇది వారి వృత్తిపరమైన అభివృద్ధికి దారితీసే వివిధ వ్యక్తుల మధ్య పరస్పర అభ్యసనాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని తెస్తుంది.

ఉపాధ్యాయులు వారు పొందిన సామర్థ్యాల ఆధారంగా ఈ కింద మూడు స్థాయిలలో వుంటారు:

1. **ప్రావీణ్య ఉపాధ్యాయుడు (ప్రవీణ్ శిక్షక్):**

ఈ వృత్తి దశలో, బోధన , అభ్యసనానికి కీలకమైన నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఉపాధ్యాయుడు వృత్తిపరంగా స్వతంత్రంగా ఉండాలి. వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలు, అభ్యసనలో వారు సంపాదించిన జ్ఞానాన్ని బలోపేతం చేయడంలో నిపుణతగలులైన ఉపాధ్యాయులకు పాఠశాలలో మార్గదర్శకులు మద్దతు ఇస్తారు. బోధనను మెరుగుపరచడంలో ప్రావీణ్యత గలిగిన ఉపాధ్యాయులకు పాఠశాల ఆధారిత మార్గదర్శకులు సహాయం చేస్తారు. ప్రావీణ్యత గలిగిన ఉపాధ్యాయుడు సంపాదించిన నైపుణ్యాలను అమలు చేయడంలో అత్యుత్తమ స్థాయి పనితీరును చేరుకున్న తర్వాత, అతను/ఆమె తదుపరి దశకు సిద్ధమయ్యేందుకు మార్గనిర్దేశం చేయబడతారు. అది ఉన్నత ఉపాధ్యాయుల దశ. ఉపాధ్యాయుడికి తదుపరి దశకు వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు ఇవ్వబడతాయి; అదే పాఠశాల స్థాయికి నైపుణ్యాలను సంపాదించడం; తదుపరి వృత్తి దశకు సంబంధించిన సాక్ష్యాలను అభివృద్ధి చేయడం కోసం మార్గనిర్దేశం అందుతుంది. ఉపాధ్యాయుడు తదుపరి దశకు సిద్ధమైన తర్వాత, అతను/ఆమె వారి నైపుణ్య మూల్యాంకనం, ఉత్తమ ఉపాధ్యాయ స్థితిని సాధించడం కోసం మార్గనిర్దేశం చేయబడతారు. నిపుణతగలులైన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను నిర్వహించడం, వనరులను ఎంచుకోవడం, పాఠ్యపుస్తకాలను అర్థవంతంగా ఉపయోగించడం, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాఠ్యాంశ లక్ష్యాలను చేరుకోవడం, విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధి పట్ల శ్రద్ధ, విద్యార్థులతో సమర్థవంతమైన సంభాషణ చేయడం వంటి సామర్థ్యాలు ప్రదర్శిస్తారు. అతను/ఆమె వ్యక్తిగతీకరించిన అభ్యసనావసరాన్ని గుర్తిస్తారు; తక్షణ భాగస్వాములయిన తల్లిదండ్రులు ఇంకా పాఠశాల నిర్వాహకులతో సంభాషిస్తారు; ప్రజాస్వామ్య, , రాజ్యాంగ విలువలు, అభ్యసనాలను ప్రోత్సహిస్తారు.

2. **ఉన్నత ఉపాధ్యాయుడు (ఉన్నత్ శిక్షక్):**

ఈ దశలో, ఒక ఉపాధ్యాయుడు బోధన-అభ్యసన ప్రక్రియకు సంబంధించి అత్యుత్తమ అభ్యసనాల ఆధారంగా బోధనలో అత్యుత్తమ ప్రమాణాలను కలిగి ఉంటారు. అతను/ఆమె బోధన, అభ్యసనానికి కీలకమైన నైపుణ్యాలను ఉపయోగించడంలో వృత్తిపరంగా సామర్థ్యం కలిగి ఉంటారు. ఉన్నత ఉపాధ్యాయులు ప్రావీణ్యతగల దశలో వున్న ఉపాధ్యాయులకు నాయకుని పాత్రను పోషిస్తారు. ప్రిన్సిపల్/హెడ్/సీనియర్ కార్యదర్శులు ఉన్నత ఉపాధ్యాయుల అభ్యసన గమనించాలి, తదనుగుణంగా వీరు శిక్షణ పొందుతారు. ఉన్నత ఉపాధ్యాయుడు తదుపరి వృత్తి దశకు సిద్ధమైన తర్వాత, అతను/ఆమె నిపుణతగల ఉపాధ్యాయ హోదాను సాధించడంలో మార్గనిర్దేశం చేయబడతారు. అతను/ఆమె ఈ వృత్తి దశలో ఎక్కువ బాధ్యతతో చర్య తీసుకోవడానికి, సంధానం చెయ్యడానికి, అన్వయించడానికి తగిన అవగాహన కలిగి ఉంటారు; సబ్జెక్ట్ అంశాలలో అభివృద్ధి గురించి తెలిసి వుంటారు; నైపుణ్య ఏకీకరణ, కొత్త పాఠ్యాంశాలతో పని చేయగలరు. అతను/ఆమె విద్యార్థుల వ్యక్తిగత, విభిన్న అభ్యసన అవసరాలను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు; అభ్యాసకుడు, బోధన సందర్భాన్ని అర్థం చేసుకున్న తర్వాత ప్రతిబింబించడం; సరిపోల్చడం, ఆవిష్కరించడంతో పాటు, సమస్యలను పరిష్కరిస్తారు. అతను/ఆమె తక్షణ, మధ్యస్థ, దీర్ఘకాలిక విద్యార్థుల అభ్యసన/విద్యా లక్ష్యాల కోసం వ్యూహాలకు వనరుగా ఉండాలి, సవాళ్లను పరిష్కరించడానికి పాఠశాల, సమాజంలోని విభిన్న భాగస్వాములతో కలిసి పని చేయాలి.

**3. నిపుణ ఉపాధ్యాయుడు (కుశల్ శిక్షక్):**

ఈ స్థాయిలో, ఉపాధ్యాయులు మార్గదర్శి పాత్రకు అసాధారణమైన సామర్థ్యంతో అత్యున్నత ప్రమాణాన్ని కలిగి ఉంటారు. ఇతర ఉపాధ్యాయులు తమ సామర్థ్యాలను మెరుగుపరచుకోవడంతోపాటు పాఠశాల వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమానికి నాయకత్వం వహించడంలో సహాయపడతారు. ఈ దశలో, ఉపాధ్యాయుడు వారి బోధనలో అత్యుత్తమ స్థాయి పనితీరును స్థిరంగా ప్రదర్శిస్తారు, సహకారంతో పని చేస్తారు. వారి అభ్యసనాన్నీ సాధననూ మెరుగుపరచడానికి సహోద్యోగులకు సలహా ఇస్తారు. ఒక నిపుణతగలుడైన ఉపాధ్యాయుడు తన అభ్యసన అవసరాలు, వారి సహోద్యోగులు, విద్యార్థుల అవసరాలను ప్రతిబింబించడం ద్వారా తన స్వంత వృత్తిపరమైన జ్ఞానం, అభ్యసనాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తారు. నిపుణ ఉపాధ్యాయులు తోటివారి పరిశీలనలలో పాల్గొంటారు, వారి స్వంత, ఇతరుల అభ్యసనానికి బాధ్యత వహిస్తారు. నిపుణ ఉపాధ్యాయుడు తదుపరి దశకు వెళ్లేందుకు ఇతరులకు మార్గదర్శకత్వం వహిస్తారు. వారు తదుపరి దశకు సంబంధించిన నైపుణ్యాలను పొందడం, సాక్ష్యాలను అభివృద్ధి చేయడం కోసం మార్గనిర్దేశం చేయబడతారు. అతను/ఆమె పాఠశాలల్లో అభ్యసన సంఘాలను అభివృద్ధి చేయడం ద్వారా వారి స్వంత బోధనా అభ్యసనాన్ని, ఇతరులను మెరుగుపరచడానికి అసాధారణమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు.

## 3.3 సామర్థ్య పెరుగుదల - అభివృద్ధి

వివరించిన అన్ని వృత్తిపరమైన క్షేత్రాలలో యోగ్యత  పెరుగుదల, అభివృద్ధి రెండూ సాధ్యమే, అవసరం కూడా. ఈ పెరుగుదల , అభివృద్ధి బోధనకు సంబంధించిన అన్ని రకాల సామర్థ్యాలకు వర్తిస్తుంది: జ్ఞానం, వైఖరులు, నమ్మకాలు, నైపుణ్యాలు, స్వభావాలు, విలువలు, బోధనా విషయం, అభ్యసనకులు, సమాజాలు, విద్యలోని తాత్విక లక్ష్యాలు మొదలైనవి అర్థం చేసుకోవడం. మూడు మార్గాలు అటువంటి పెరుగుదలకు దారితీస్తాయి:


**అ) అనుభవం** - అనుభవం, ప్రతిబింబం ఉపాధ్యాయుల బోధనా అభ్యసన, వారి జ్ఞానాన్ని వృద్ధిచేయడం, సిద్ధాంతాలు, నమ్మకాలపై అవగాహన, సందర్భం,అభ్యాసకులు, అభ్యసన ప్రక్రియతో పాటు విద్యా లక్ష్యాలపై వారికి మరింత అవగాహన కలిగిస్తాయి. ప్రారంభంలో, ఉపాధ్యాయుడు బోధన  నిత్యకృత్యాలతో సుపరిచితం కావాలి, వివిధ వృత్తిపరమైన, కార్యాలయ అవసరాలకు అలవాటుపడాలి, ఇది ఏ వృత్తికైనా సాధారణం. క్రమంగా, విద్యార్థులందరికీ బోధించడం, విద్యా లక్ష్యాలను సాధించడం వంటి ప్రధాన పనిలో పాల్గొనడానికి ఎక్కువ మానసిక సమయం ఉంటుంది. సర్వీసు పూర్వ ఉపాధ్యాయ శిక్షణా దశలో 'సైద్ధాంతిక' అభ్యసన ప్రాముఖ్యత, విలువ, ఉపాధ్యాయులచే మరింత స్పష్టంగా, విలువైనదిగా మారింది. ఉపాధ్యాయులు వృత్తిపరమైన గుర్తింపు, వృత్తిపై అవగాహన పట్ల గొప్ప భావాన్ని కూడా కలిగి వుంటారు. ఉపాధ్యాయులందరూ అనుభవం ద్వారా నేర్చుకుని అభివృద్ధి చెందుతారు.

**ఆ) అవగాహన, ప్రతిస్పందన** - వృత్తిపర అభ్యసనలో వున్న సామాజిక స్వభావం ఇప్పుడు ఎక్కువగా గుర్తించబడుతోంది. సహోద్యోగులతో మాట్లాడటం ద్వారా అభ్యసన, 'ఇతర చోట్ల పనులు ఎలా జరుగుతాయి' మొదలైనవాటి గురించి అభ్యసన, ఉపాధ్యాయుల అభ్యసన, వృద్ధికి ముఖ్యమైన వనరులు. సమావేశాలు, కార్యశాలలకు హాజరవడం, వృత్తిపరమైన అభ్యసనాల సమూహాలలో భాగం కావడం, విద్యా సంబంధిత కార్యాలయాలకు కాకుండా ఇతర కార్యాలయాల గురించి తెలుసుకోవడం ద్వారా ఉపాధ్యాయులు నేర్చుకునే అవకాశాలను  పొందుతారు.

**ఇ) నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి** - నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ కార్యశాలలు, సామర్ధ్య పెంపు సమావేశాలు, నైపుణ్య పెంపు కోర్సులు, కొత్త జ్ఞానం, అభ్యసనాలు లేదా కొత్త నైపుణ్య అంశాలు, సామర్ధ్యాలను, అనుబంధ సామర్ధ్యాలను అభివృద్ధి చేయడానికి అవకాశాలను అందిస్తాయి, తద్వారా కొత్త వృత్తి మార్గాలకు దారి తీస్తాయి. అందువల్ల, కొత్త అంశాల గురించి తెలుసుకోవడానికి, ఎక్కువ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇది ఒక ముఖ్యమైన అవకాశం.

## 3.4 జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు (ఎన్‌పిఎస్‌టి)

ప్రమాణాలు సమర్థవంతమైన మార్గంలో బోధన నాణ్యతను నిర్వచిస్తాయి. ఇవి "మంచి బోధన"ను సూచిస్తాయి. అలాగే "ప్రమాణాలను చేరుకోవడం" అంటే ఏమిటో గుర్తిస్తాయి. వృత్తిపరంగా, ఈ ప్రమాణాలు వాటి ప్రయోజనం, వ్యాప్తి ఆధారంగా వర్గీకరించబడ్డాయి. ఈ ప్రమాణాలు సాధారణమైనవి లేదా సంబంధిత  క్షేత్రాలకు నిర్దిష్టమైనవి కావచ్చు. అందరు బోధన నిపుణులును కలిపి, లేదా ప్రావీణ్యత నుండి నిపుణతగల అభ్యసన స్థాయి వర కు మార్గదర్శకాన్ని అందిస్తూ వివిధ వృత్తి దశల్లోని ఉపాధ్యాయులను క్రమంగా చేర్చేవిధంగా వీటిని నిర్వచించవచ్చు.





**చిత్రం. 2 వృత్తి ప్రమాణాలు & సామర్ధ్యం పై దృష్టాంతం**

ఎన్ఈపి 2020 దార్శనికతకు అనుగుణంగా, పేర్కొన్న మూడు క్షేత్రాలలో ప్రమాణాలు బోధనా నిపుణుల జీవితకాల వృత్తి పరిణామాన్ని చేర్చడానికి విస్తృతంగా నిర్వచించబడ్డాయి. ఎన్ సి ఇ ఆర్ టి, ఎస్ సి ఇ ఆర్ టిలు, వివిధ స్థాయిలు, ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల తయారీ, అభివృద్ధిలో నిపుణుల సంస్థలు, ఉన్నత విద్యా సంస్థలతో సంప్రదించి ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం అభివృద్ధి చేయబడింది.

# 4. జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాల (ఎన్‌పిఎస్‌టి) రూపురేఖా చట్రం

జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు ఉపాధ్యాయుల పనిలోని నిర్దిష్ట అంశాల ద్వారా వివరించబడుతుంది. ఈ రూపురేఖా చట్రం బహుళ క్షేత్రాలను కలుపుతూ 'ప్రమాణాలు' అని పిలువబడే కింది మూడు పరస్పర సంబంధం ఉన్న అంశాలతో అమర్చబడింది.

**4.1 ప్రమాణం 1: ప్రధాన విలువలు & నైతికత** - ఈ ప్రమాణం ఉపాధ్యాయుడు అభివృద్ధి చేయాలని భావిస్తున్న ప్రధాన విలువలు, నైతికతకు సంబంధించిన క్షేత్రాలను కలుపుతుంది. ఉపాధ్యాయ వృత్తిలో ప్రధాన విలువలు, నైతికత కీలక పాత్రను పోషిస్తాయి. అవి ఉపాధ్యాయుల విలువల వృత్తిపరమైన అభివృద్ధిని రూపొందించే మార్గదర్శక సూత్రాలుగా పనిచేస్తాయి. అవి సమగ్రత, వృత్తి నైపుణ్యం, నిజాయితీ, గౌరవం, విశ్వాసం, తరగతి గదిలో పరస్పర అవగాహన, ఉపాధ్యాయులు వారి బోధనా నైపుణ్యాలను, జీవితకాల అభ్యసనాన్ని నిరంతరం మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ ప్రధాన విలువలు, నైతికతలను సమర్థించడం ద్వారా ఉపాధ్యాయులు సమానత్వం, సమ్మిళితత్వానికి పునాదిని సృష్టించడం జరుగుతుంది.




చిత్రం. 3 ప్రధాన విలువలు, నైతికతలపై దృష్టాంతం

**4.2 ప్రమాణం 2: జ్ఞానం & అభ్యాసం** - ఈ ప్రమాణం ప్రతి వృత్తి దశలో ప్రభావవంతంగా పనిచేయడానికి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల గురించి, బోధన-అభ్యసనాల గురించి తెలుసుకోవాలని, అర్థం చేసుకోవాలని ఆశించే దానికి సంబంధించిన క్షేత్రాలను గురించి తెలుపుతుంది. బోధన-అభ్యసన ప్రక్రియ, అభ్యసన మదింపుని నిర్వహిస్తున్నప్పుడు ఉపాధ్యాయులు పిల్లలకు తగిన అభ్యసన అనుభవాలను ఎలా రూపొందిస్తారో కూడా

ఈ ప్రమాణం తెలుపుతుంది. ఉపాధ్యాయుల జ్ఞానం, సాధనా క్షేత్రం విస్తృతమైనది. విషయ పరిజ్ఞానం, సంబంధిత బోధనా

విషయ పరిజ్ఞానం, సబ్జెక్ట్‌ను ప్రదర్శించే మార్గాల జ్ఞానం, విద్యా లక్ష్యాలు, జాతీయ విద్యా వ్యవస్థల పరిజ్ఞానం, విధానాలు, చరిత్ర, అభ్యసన సిద్ధాంతం, సందర్భాలు, విద్యా అభ్యసనాల పరిజ్ఞానం, అభ్యాసకుడి నిర్దిష్ట జ్ఞానాన్ని కలిగి ఉంటుంది. జ్ఞానం, సాధన అనేది పనులను 'చేయడానికి' సామర్థ్యాలు, స్వభావాలను, బాధ్యతా భావాన్ని కలిగి ఉంటుంది: విద్యార్థులను కలుపుకొని, అర్థవంతంగా నిమగ్నం చేయడం, ప్రణాళిక వేయడం, బోధించడం, అంచనా వేయడం, ప్రతిబింబించడం, వనరులను ఎంచుకోవడం, అభివృద్ధి చేయడం, ఉపయోగించడం, అభ్యసనాన్ని రూపొందించడం, నిర్వహించడం, తరగతి గది, గ్రంథాలయం, ప్రయోగశాల, 'క్షేత్ర పర్యటనలు', మైదానాలతో సహా విభిన్న పాఠ్యాంశాలలో అనుభవాలు, విద్యార్థులందరూ సమగ్రంగా నేర్చుకునేందుకు ఇంకా అభివృద్ధి చెందడానికి తోడ్పడతాయి.




చిత్రం. 4 జ్ఞానం - అభ్యాసం పై దృష్టాంతం

**4.3 ప్రమాణం 3: వృత్తిపరమైన పెరుగుదల - అభివృద్ధి** - ఈ ప్రమాణం నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి (సిపిడి) కోసం కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రతి దశలో వృత్తిపరమైన జ్ఞానం/సామర్థ్యం, అభ్యసనాన్ని మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ఏమి చేయాలో దానికి సంబంధించిన క్షేత్రాలను సూచిస్తుంది. నిపుణులుగా ఉపాధ్యాయులు తమ వృత్తిపరమైన గుర్తింపుకు విలువనివ్వాలి. వారి సామర్థ్యాలు పెరుగుదలకు, అభివృద్ధి చెందడానికి నిరంతరం కృషి చేయాలి. ఈ పత్రంలో ఉపయోగించబడిన సామర్థ్య కార్యాచరణ నిర్వచనంలో స్పష్టం చేయబడినట్లుగా, సామర్థ్యం అనేది ఇటువంటి అన్ని రకాల జ్ఞానం, స్వభావాలు, సామర్థ్యాలను సూచిస్తుంది




చిత్రం. 5 వృత్తిపరమైన పెరుగుదల - అభివృద్ధిపై దృష్టాంతం

| ప్రమాణం 1: ప్రధాన విలువలు - నైతికత | | | |
|---|---|---|---|
| ఉపాధ్యాయుల నుంచి ఆశిస్తున్న ప్రధాన విలువలు - వృత్తిపరమైన నైతికత | | | |
| క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన రాజ్యాంగ విలువలు | రాజ్యాంగ విలువలకు సంబంధించి తార్కికంగా, ప్రాధాన్యతతో, ప్రతిబింబించి వివరించే సామర్థ్యం | | |
| | సమాచారాన్ని నైతికంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించగల సామర్థ్యం; విద్యార్థుల గౌరవానికి హామీ ఇవ్వడం | | |
| | భారత రాజ్యాంగంలోని నిబంధన 51 Aలో ఇవ్వబడిన ప్రాథమిక విధిపై అవగాహన, అభ్యసన | | |
| | వివాదాస్పద పరిస్థితుల్లో చట్టపరమైన బాధ్యతలు, నియమాలు, నిబంధనలు, విధానాలు, నైతిక కారణాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం, సంక్లిష్ట వాతావరణాలలో చర్చలు జరపడం | | |
| వృత్తిపరమైన సంబంధాలు | అభ్యాసకులకు సహపాఠ్యవిషయక అవకాశాలను ప్రారంభించడానికి ఇతర నిపుణులు, సంస్థలతో సమన్వయించటం | | |
| | పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల, సమాజం పాత్రను గుర్తించి, అర్థం చేసుకోవడం | | |
| | వనరులను పంచుకోవడం కోసం సొంత పాఠశాల, ఇతర సంస్థలు, సంఘాల మధ్య పరస్పర సంబంధాలను కొనసాగించగల సామర్థ్యం మొదలైనవి. | | |
| | పాఠశాల లోపల, వెలుపల విభిన్న వాటాదారులతో సంబంధాలను పెంపొందించుకోవడం, సంక్లిష్ట వాతావరణాలలో చర్చించే సామర్థ్యం | | |
| | విద్యార్థులందరికీ కలిపి విద్యా లక్ష్యాలను సాధించడానికి, పాఠశాల సభ్యులందరికీ అనుకూలమైన పని వాతావరణం, శ్రేయస్సును నిర్ధారించడానికి సంస్థ దక్షతతో, సమర్థవంతంగా పనిచేయడానికి లక్ష్యాలు, వ్యూహాలను నిర్దేశించగల సామర్థ్యం | | |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| ప్రతి పిల్లవాని (బిడ్డ)లోని ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించడం, పెంపొందించడం, ప్రోత్సహించడం | పిల్లల అభివృద్ధి, అభ్యసనపై ప్రభావం | వివిధ దశలు, అభివృద్ధి రంగాలకు సంబంధించిన సిద్ధాంతాల అవగాహన (అభిజ్ఞ, భాషా, సామాజిక, భావోద్వేగ, భౌతిక) | అభ్యసన నమూనాలను గుర్తించడానికి వ్యైయుక్తుల అభివృద్ధికి జ్ఞాన అనువర్తన, పిల్లల అభివృద్ధిని అవగాహనచేసుకోవడం | సహోద్యోగుల కోసం పిల్లల అభివృద్ధి సిద్ధాంతాల నమూనా అనువర్తన |
| | అభ్యాసకుల వైవిధ్యం | వివిధ రకాల అభ్యాసకుల వైవిధ్యం (నేర్చుకునే శైలులు, అభ్యసన అవసరాలు, సామాజిక-ఆర్థిక స్థితి, సంస్కృతి, భాష, కుటుంబ నిర్మాణం మొదలైనవి) గురించి స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవడం; పాఠశాల, తరగతి గదిలో ఈ వైవిధ్యాన్ని గుర్తించడం | విద్యార్థుల భిన్న అవసరాలను తీర్చడానికి, మినహాయింపు లేని తరగతి గదిని రూపొందించడానికి అభ్యసన వనరుల జ్ఞానాన్ని ఉపయోగించడం. | తరగతి గది అనుభవం ఆధారంగా వ్యక్తిగత విద్యార్థుల విభిన్న అవసరాలను నిర్ధారించి పరిష్కరించగల సామర్థ్యంతో ఉండడం |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | వికలాంగ, ప్రతిభావంత విద్యార్థుల అభ్యసన అవసరాలు | వివిధ రకాల వైకల్యాలు, వాటి ప్రత్యేక అభ్యసన అవసరాలు అలాగే ప్రతిభావంతులైన పిల్లల అవసరాల గురించి అవగాహన ఉండడం; వారి అభ్యసనానికి మద్దతు ఇవ్వడానికి వ్యూహరచన చేయడం | తరగతిలోని వివిధ విద్యార్థుల అవసరాలను గుర్తించడానికి, పరిష్కరించడానికి ప్రత్యేక అవసరాలకు సంబంధించిన జ్ఞానాన్ని ఉపయోగించడం | నిపుణుల జోక్యం అవసరమయ్యే ప్రత్యేక అవసరాలను గుర్తించగల సామర్థ్యం, అటువంటి పరిస్థితులను ఎలా నిర్వహించాలో తోటివారికి సలహాలను అందించడం |
| విషయ జ్ఞానం, సంభావిత అవగాహన, అనువర్తన | | క్షేత్రజ్ఞానం, అవగాహన, అనువర్తనాన్ని వ్యాప్తి చేసే సామర్థ్యాలను కలిగివుండడం | అంతః, అంతర-పాఠ్యాంశ అనుసంధానాలను వర్తింపజేయడం; స్థానిక, స్వదేశీ పరిజ్ఞానాన్ని ఏకీకృతం చేయడం | పాఠ్యాంశాలలో నూతనమైన పరిణామాలు తెలియడంతోపాటు పాఠ్య ప్రణాళిక లావాదేవీల్లో కొత్త భావనలను తీసుకురావడం |
| పాఠ్యప్రణాళిక | పాఠ్యప్రణాళిక రూపురేఖా చట్రం | సబ్జెక్ట్ లో పాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక రూపురేఖాచట్రం లక్ష్యాలపై స్పష్టమైన అవగాహనను | అంతః, అంతర విషయ పాఠ్యప్రణాళిక అనుసంధానాలను అర్థం చేసుకోవడానికి, అభివృద్ధి చేయడానికి | నూతన పరిణామాలు, కొత్త పరిజ్ఞానాన్ని పరిగణనలోకి తీసుకుని పాఠ్య |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | | పెంపొందించుకోవడం | సహోద్యోగులతో సహకరించడం | ప్రణాళిక లావాదేవీలను సవరించడం |
| విద్యార్థుల అభ్యసన కోసం విషయాభివృద్ధి | శిక్షణ/ బోధనా వ్యూహాలు, అభ్యసన వర్గీకరణలు | సాధారణ బోధనా వ్యూహాలు, బోధనలో ఉపయోగించే వర్గీకరణలను అభ్యసన, సాధారణ బోధనా పద్ధతులు, వనరుల అవగాహన | సొంత బోధనాంశాలలో అభ్యసన వర్గీకరణలు, బోధనా వ్యూహాలను ఉపయోగించి అభివృద్ధి పరంగా తగిన అభ్యసన లక్ష్యాలు/ఫలితాలను అభివృద్ధి చేయడం. | అభ్యసన సిద్ధాంతాలు, శిక్షణ/బోధనా వ్యూహాలు, ఆకర్షణీయమైన పాఠ్య ప్రణాళికలను రూపొందించడానికి అభ్యసన వర్గీకరణలను ఎంచుకోవడంలో సహచరులకు సలహాదారుగా ఉండడం |
| | విభిన్న శిక్షణ/బోధన | విభిన్న బోధనా వ్యూహాల గురించి స్పష్టమైన గ్రహణశక్తి, అవగాహన; అభ్యసనలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో వీటి | విద్యార్థులను అభ్యసనలో నిమగ్నం చేయడానికి విభిన్న సూచనల అనువర్తన | విద్యార్థులు పాల్గొనటానికి తగిన విభిన్నమైన కార్యకలాపాలు, వ్యూహాలను రూపొందించడంలో సహోద్యోగులకు |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | | పాత్రను ప్రదర్శించడం | | సలహాదారుగా ఉండడం. |
| | విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, ఉన్నత-క్రమ ఆలోచనా నైపుణ్యాల వంటి జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వ్యూహాలు, సాధనాలు | విమర్శనాత్మక, సృజనాత్మక ఆలోచన,/లేదా ఇతర ఉన్నత-క్రమ ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేసే సాధారణ బోధనా వ్యూహాలపై లోతైన అవగాహన ఉండడం. | అటువంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి తగిన బోధనా వ్యూహాలను ఉపయోగించడం. | ఈ రంగంలో ఇటీవలి పరిణామాల పరిజ్ఞానం ఆధారంగా కొత్త బోధనా వ్యూహాలను రూపొందించడం. |
| అభ్యసన ప్రణాళికలు | అభ్యసన లక్ష్యాలు - ఉద్దేశాలు | కొలవగల, సాధించగల అభ్యసన లక్ష్యంపై అవగాహన | పాఠ్యాంశాల నిర్మాణంతో సమలేఖనం చేయబడిన విషయం కోసం కొలవదగిన, సాధించగల అభ్యసన | అధిక అంచనాలను ఏర్పరచుకోవడం; సవాలు చేసే ఇంకా సాధించగల లక్ష్యాలను అభివృద్ధి చేయడం; విద్యార్థుల |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | | | లక్ష్యాలను సృష్టించడం | విభిన్న అవసరాలను తీర్చడం; వారి సమగ్ర అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవడం |
| | అభ్యసన అనుభవాల ప్రణాళిక | నిర్దిష్ట అభ్యసన లక్ష్యం కోసం అభ్యసన ప్రణాళికను అభివృద్ధి చేయగల సామర్థ్యం | వ్యక్తిగతఅభ్యాసకుల అవసరాలను పరిగణలోకి తీసుకుని అవకలిత అభ్యసన ప్రణాళికలను రూపొందించడం | పాఠ్యప్రణాళిక ఆధారంగా అనుసంధాన అభ్యసన ప్రణాళికా శ్రేణిని సృష్టించగల సామర్థ్యం. |
| అభ్యసన మదింపు, అభ్యసన కోసం మదింపు, అభ్యసనగా మదింపు | మదింపు వ్యూహాలు | వివిధ రకాల మదింపు వ్యూహాలు, ఉపకరణాల అవగాహన | విద్యార్థుల అభ్యసన అవసరాల ఆధారంగా తగిన మదింపు వ్యూహాలను ఎంచుకోవడం | సంస్థాగత, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మదింపు విధానాల పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం |
| | మదింపు సమాచారం | మదింపు సమాచారం నుండి విద్యార్థులపై అంతర్దృష్టులను పొందడం | లక్ష్యాలను ఏర్పరుచుకోవడానికి, అభ్యసన ప్రణాళికలను రూపొందించడానికి మదింపు సమాచారాన్ని | విద్యార్థి/తరగతి పనితీరుపై ఏకీకృత వీక్షణను రూపొందించడానికి బహుళ మూలాల నుండి వివరాలను |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | | | ఉపయోగించడం | ప్రభావితం చేసి తగిన నివారణ ద్వారా అభ్యసనానికి మద్దతు ఇవ్వడం |
| | వ్యక్తీకరణ, ప్రతిపుష్టి | విద్యార్థుల పనితీరు వివరాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో వ్యక్తీకరించడం; పురోగతిపై అభిప్రాయాన్ని అందించడం | విద్యార్థి తల్లిదండ్రులు, సంరక్షకులతో విద్యార్థి పనితీరుపై నిర్దిష్ట అభిప్రాయాన్ని పంచుకోవడం | విద్యార్థుల అభ్యసనానికి మార్గనిర్దేశం చేయడంలో తల్లిదండ్రులు, సంఘుసభ్యులతో సహకరించడం |
| విద్యలో సాంకేతికత వినియోగం, సమీకృతం చేయడం | | విద్యలో సాంకేతికత పాత్రను అర్థం చేసుకోవడం | బోధన-అభ్యసన, మదింపు, తరగతి గది నిర్వహణలో మద్దతు ఇవ్వడానికి సమాచార, సాంకేతిక (ఐసిటి) ఉపకరణాలను ఉపయోగించడం | స్వీయ , సహోద్యోగుల కోసం బోధన- అభ్యసనానికి మద్దతు ఇవ్వడానికి తగిన సాంకేతిక వనరులను సృష్టించడం |
| తరగతి గది భాగాలు, | సురక్షితమైన, పోషణ, సహాయక | సురక్షిత, సమ్మిళిత తరగతి గదిని | నిర్భయంగా అభిప్రాయాలను | సురక్షిత, సమ్మిళిత తరగతి గదిని |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| క్రియాశీలత | అభ్యసన వాతావరణం | సృష్టించడానికి సౌకర్యాలు, వనరులను నిర్వహించడం | పంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించడంతో సహా సమ్మిళిత, సహాయక అభ్యసన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం | అభివృద్ధి చేయడంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం |
| | తరగతి గది నిర్వహణ | తరగతి గది నిర్వహణ విధానాల పరిజ్ఞానం, వాటిని ఉపయోగించగల సామర్థ్యాన్ని ప్రదర్శించడం | విద్యార్థి ప్రవర్తనలో వైవిధ్యాన్ని అర్థం చేసుకుని పరిగణలోకి తీసుకోవడం | విద్యార్థులలో స్వీయ-క్రమశిక్షణ, వ్యక్తిగత బాధ్యత, నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం (ఆదర్శపాత్ర) |
| | తరగతి గదిలో ప్రభావవంతమైన వ్యక్తీకరణ | వివిధ శబ్ద, అశాబ్దిక తరగతి గది వ్యక్తీకరణ వ్యూహాలను అర్థం చేసుకునే సామర్థ్యం | అభ్యసనలో భాగస్వామ్యమయ్యేలా చేయడానికి వివిధ శబ్ద, అశాబ్దిక తరగతి గది వ్యక్తీకరణ వ్యూహాలను ఉపయోగించడం; వాటికి | సహోద్యోగులకు వారి తరగతి గది వ్యక్తీకరణను మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వడానికి / మార్గనిర్దేశం చేయడానికి నిర్మాణాత్మక అభిప్రాయాన్ని |

| ప్రమాణం 2: జ్ఞానం, అభ్యాసం | | | | |
|---|---|---|---|---|
| తరగతి గదిలో ప్రభావవంతమైన బోధనాంశాల పరంగా ఉపాధ్యాయుడు ఏమి తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి, ఏమి చేయగలడు అనే వాటిపై అవగాహన | | | | |
| క్షేత్రం | ఉప క్షేత్రం | ప్రావీణ్య ఉపాధ్యాయుడు | ఉన్నత ఉపాధ్యాయుడు | నిపుణ ఉపాధ్యాయుడు |
| | | | ప్రతిస్పందించడం | అందించడం |
| | భాషా వైవిధ్యం - బహుభాషావాదం | భాషా వైవిధ్యం, సంబంధిత భాష(ల)లో నైపుణ్యంతో సంబంధం లేకుండా పిల్లలందరి పట్ల సమ్మిళితను ప్రదర్శించడం | బోధన , అభ్యసనాన్ని సులభతరం చేయడానికి తరగతిలో బహుభాషావాదాన్ని ఉపయోగించడంలో సహోద్యోగులకు మద్దతు ఇవ్వడం | తోటివారిలో బోధన, అభ్యసనాన్ని సులభతరం చేయడానికి బహుభాషావాదాన్ని ఉపయోగించాలని సూచించడం |

| ప్రమాణం 3: వృత్తిపరమైన వృద్ధి, అభివృద్ధి | | | |
|---|---|---|---|
| **వృత్తిపరమైన అభ్యాసంలో అభివృద్ధి  చేయగల సామర్థ్యం, వృద్ధి** | | | |
| **క్షేత్రం** | **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| అభ్యసన అవసరాలు | అభ్యసన అవసరాలను గుర్తించి స్వంత వృత్తిపరమైన అభివృద్ధి కోసం లక్ష్యాలను ఏర్పరుచుకోవడం | భాగస్వాముల నుండి స్వీకరించిన సలహాల ఆధారంగా వృత్తిపరమైన అభివృద్ధి ప్రణాళికను రూపొందించడం | సహోద్యోగులకు వృత్తిపరమైన అభివృద్ధి అవకాశాల ప్రణాళిక, ఆచరణ |
| ప్రతిబింబ సాధన | ప్రతిబింబ సాధనల అవగాహనను ప్రదర్శించడం | సొంత బోధనను సవరించడానికి ప్రతిబింబ పద్ధతులను ఉపయోగించడం | ప్రతిబింబ అభ్యాసాలను వర్తింపజేయడంలో సహోద్యోగులకు మద్దతు/మార్గదర్శం ఇవ్వడం |
| అభ్యసన సమూహంలో పాలుపంచుకోవడం, భాగస్వామ్యం కావడం | పాఠశాల లోపల, వెలుపల అభ్యసన అవకాశాలలో పాల్గొనడం | సమావేశాలు, సెమినార్‌లు లేదా వెబినార్లలో వారి పరిశోధన, అభ్యసనాన్ని ప్రదర్శించడం | పాఠశాలలో అభ్యసన సంఘాన్ని ప్రారంభించి, వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం |

# 5. అమలు

జాతీయ ఉపాధ్యాయ నాణ్యత కేంద్రం (ఎన్ సిటిక్యూ) అనేది ఎన్‌సిటిఇలో ఏర్పాటు చేయబడిన డిజిటల్ మాధ్యమం. ఇది ఉపాధ్యాయుల భాండాగారంని కలిగి ఉంటుంది; ఎన్‌పిఎస్‌టి కార్యాచరణకు బాధ్యత వహిస్తుంది. ఇంకా, మరింత మంది ఉపాధ్యాయులు, ఏజెన్సీల తయారీ కోసం భాగస్వాములు/అమలుచేసే ఏజెన్సీల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం చేపట్టబడుతుంది. ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం అమలు, ప్రభావ మూల్యాంకనం 75 కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలల్లో (25 కెవియస్ + 25 ఎన్ వియస్+ 25 సిబియస్ఇ), 1175 మంది ఉపాధ్యాయులతో దేశవ్యాప్తంగా ప్రయోగాత్మకంగా చేయబడింది. ప్రయోగాత్మక కార్యక్రమం లక్ష్యాలు, కిందపేర్కొన్న విధంగా, వున్నాయి:

- ఉపాధ్యాయుల యోగ్యత స్థాయి, వృత్తి దశను గుర్తించడం
- ఉపాధ్యాయ నైపుణ్యం/సామర్థ్యాలు, బోధన పై ఎన్‌పిఎస్‌టి ప్రయోగాత్మక కార్యక్రమం ప్రభావాన్ని కొలవడం
- ఎన్‌పిఎస్‌టి అమలు వ్యూహంపై భాగస్వామ్యులు అభిప్రాయాన్ని సేకరించడం

## 5.1 కార్యాచరణ ప్రణాళిక

ఉపాధ్యాయుల నాణ్యతను అనుసంధానించడం కోసం ప్రమాణాలను స్పష్టంగా నిర్వచించడం ద్వారా, ఉపాధ్యాయులు వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అభివృద్ధి మార్గాన్ని సూచించడం ద్వారా విద్యను సమూలంగా మార్చగల సామర్ధ్యం ఎన్‌పిఎస్‌టికి వుంది. నియంత్రిత పద్ధతిలో ఎన్‌పిఎస్‌టి ప్రయోగాత్మక కార్యక్రమ అమలు పరీక్షించబడింది. అమలు ప్రక్రియ కింది దశలను కలిగి ఉంటుంది:

- లక్షిత సమూహ నమోదు
- ప్రమాణాల అనువర్తన - ఉపాధ్యాయ వృత్తి దశను గుర్తించడం
- గుణాత్మక మదింపు

ఎన్‌పిఎస్‌టి ప్రకారం, ఒక ఉపాధ్యాయుడు వారి బోధనా వృత్తిలో వారి నైపుణ్యాలనూ సామర్థ్యాన్ని పెంపొందించుకుంటూ వుండాలి. ఉపాధ్యాయులు స్వీయ-మదింపు సాధనాలు, ఇతర మదింపు సాధనాల సహాయంతో వారి సామర్థ్య చిత్రపటాన్ని గీయగలరు. అధికారిక మదింపు ఉపాధ్యాయ సామర్థ్య కార్యభార అభివృద్ధిని కలిగి ఉంటుంది. ఇది ఉపాధ్యాయ సామర్థ్య విధులలో బోధనా పనితీరు, తరగతి గది ప్రదర్శన(లు), భాగస్వాముల నుండి ప్రతిపుష్టి సాక్ష్యం (360 డిగ్రీ), / లేదా సన్నిహితులు, మార్గదర్శకుల నుండి పరిశీలన నివేదికలను కలిగి ఉంటాయి. పనితీరు సూచికల రూపనిరూపణతో సహా పరీక్ష/మదింపు కోసం ఉపకరణాలు/సామగ్రి 6 వ అధ్యాయంలో ఇచ్చిన సూచనాత్మక మదింపు ఆధారంగా అభివృద్ధి చేయబడవచ్చు.

ఎన్‌పిఎస్‌టి ప్రారంభానికి కార్యాచరణ ప్రణాళిక కింది విధంగా ఉంది:-

అ) ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రాన్ని ప్రారంభించడం; అమలుకు బాధ్యత వహించే సంస్థలు/ఏజెన్సీల సామర్థ్యం పెంపుదల.

ఆ) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రం అనుసరణ.

ఇ) ఎన్ఈపి 2020 లోని పేరా 5.20లో నిర్దేశించిన విధంగా ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, శిక్షణ మొదలైన వాటితో ఎన్‌పిఎస్‌టి సమీకృతం చేయడం.

ఈ) ఉపాధ్యాయుడు సామర్థ్యాలను చేరుకోవడానికి వీలుగా వనరులు/మెటీరియల్/ స్వీయ-అభివృద్ధి మార్గదర్శి/ మూల్యాంకన సాధనాల అభివృద్ధి.

## 5.2 వర్తింపు

అ) ఎన్‌పిఎస్‌టిని కేంద్ర ప్రభుత్వం కింద ఉన్న సంస్థలు/సంఘాలు, రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు నియమించిన తగిన సంస్థ ద్వారా అమలు చేయాలి.

ఆ) సముచితంగా నియమించబడిన సంస్థ (కేంద్ర/రాష్ట్ర) ఒక వివరణాత్మక విధానాన్ని రూపొందించి, ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధి, వృత్తి నిర్వహణ కోసం ఎన్‌పిఎస్‌టి మార్గదర్శక పత్రంతో అమలు, సమీకృతం చేయడం సూచనలను నిర్దేశిస్తుంది.

ఇ) ఎన్‌పిఎస్‌టిపై ఎన్‌సిటిఇతో అనుసంధానం చేయడానికి తగిన ప్రభుత్వం నోడల్ అధికారిని నియమిస్తుంది.

ఈ) ఎన్‌సిటిఇ నోడల్ అధికారుల సమావేశాలు/కార్యశాలలను నిర్వహిస్తుంది.

ఉ) ఎన్‌పిఎస్‌టి అమలుకు బాధ్యత వహించే ప్రతి నియమించబడిన సంస్థ వివరాలను ఎన్‌సిటిఇతో పంచుకుంటుంది.

ఊ) ఎన్‌సిటిఇ సమాచార నిర్వహణ చేస్తుంది. సాధనాలతో సహా నిపుణుల, వనరుల కేంద్రంగా ఉంటుంది, వీటిని తగిన ప్రభుత్వం/సంస్థతో పంచుకుంటుంది.

ఎ) ఎన్ఈపి 2020 లోని పేరా 5.20లో ప్రస్తావించిన విధంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తిపరమైన అభివృద్ధి, వృత్తి నిర్వహణతో ఎన్‌పిఎస్‌టి అనుసంధానించబడుతుంది.

## 5.3 క్రమానుగత సమీక్ష

ప్రమాణాల సమర్థతపై వాస్తవిక విశ్లేషణ ఆధారంగా వృత్తిపరమైన ప్రమాణాలు క్రమానుగతంగా సమీక్షించబడి, సవరించబడతాయి.

# 6. ఎన్‌పిఎస్‌టి రూపురేఖాచట్ర ఆధారంగా మదింపు ఉపకరణాలు (సూచనాత్మకం)

## ప్రమాణం 1: ప్రధాన విలువలు, నైతికత

| క్షేత్రం 1: భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన రాజ్యాంగ విలువలు |
|---|
| **ఎస్ డి 1.1 -** రాజ్యాంగ విలువలకు సంబంధించి తార్కికంగా ప్రతిబింబించే, వివరించే సామర్థ్యం |
| 1.1.1. విద్యార్థులు, సహోద్యోగులందరి పట్ల గౌరవంతో, న్యాయంగా వ్యవహరించడం<br>1.1.2. అందరూ తమ ఆలోచనలు, భావాలను స్వేచ్ఛగా పంచుకునే సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా అందరి మధ్య ఐక్యత, సామరస్యాన్ని ప్రోత్సహించడం |
| **ఎస్ డి 1.2 -** సమాచారాన్ని నైతికంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించగల సామర్థ్యం; విద్యార్థుల గౌరవాన్ని పరిరక్షించడం |
| 1.2.1 విద్యార్థుల సమాచారాన్ని రక్షిస్తారు; అధికారులు నిర్దిష్ట ప్రయోజనాల కోసం అవసరమైతే తప్ప ఈ సమాచారాన్ని పంచుకోరు. |
| **ఎస్ డి 1.3 -** భారత రాజ్యాంగంలోని నిబంధన 51 Aలో ఇవ్వబడిన ప్రాథమిక విధి పై అవగాహన , అభ్యసన |
| 1.3.1. విద్యార్థులందరిలో మన దేశం పట్ల ప్రేమను, మన సుసంపన్నమైన, వైవిధ్యమైన వారసత్వం పట్ల గర్వాన్ని చురుగ్గా నింపడం.<br>1.3.2. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, దేశాభివృద్ధికి దోహదపడేలా విద్యార్థులను ప్రోత్సహించడం. |
| **ఎస్ డి 1.4 -** వివాదాస్పద పరిస్థితులలో చట్టపరమైన బాధ్యతలు, నియమాలు, నిబంధనలు, విధానాలు, నైతిక కారణాలు అర్థం చేసుకునే సామర్థ్యం, సంక్లిష్ట వాతావరణంలో చర్చలు జరపడం |
| 1.4.1. పేర్కొన్న నియమాలను (పాఠశాల, రాష్ట్ర నిబంధనలు) శ్రద్ధగా అనుసరిస్తారు. వాటిని విస్మరించడం లేదా ఉల్లంఘించడం వల్ల కలిగే పరిణామాల గురించి అవగాహన ఉంటుంది.<br>1.4.2. విద్యార్థులు, సహోద్యోగులను నియమాలను అనుసరించమని మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తారు;సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించడంలో వారికి సహాయపడడం. |

| క్షేత్రం 2: వృత్తిపరమైన సంబంధాలు |
|---|
| **ఎస్ డి 2.1 -** అభ్యాసకులకు సహపాఠ్యవిషయక అవకాశాలను ప్రారంభించడానికి ఇతర నిపుణులు, సంస్థలతో అనుసంధానం చేయడం |
| 2.1.1. విద్యార్థులకు విభిన్న అభ్యసన అవకాశాలను సృష్టించడానికి పాఠశాలలోని సహోద్యోగులు, ఇతర నిపుణులతో సహకరిస్తారు.<br>2.1.2. విద్యార్థుల కోసం వాస్తవిక లక్ష్యాలను నిర్దేశిస్తారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా, విలువైనదిగా భావించే సహాయక అభ్యసన సంస్కృతిని సృష్టించడం ద్వారా వాటిని సాధించడంలో వారికి సహాయపడడం. |
| **ఎస్ డి 2.2-** పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, సమాజం పాత్రను గుర్తించగల సామర్థ్యం, అవగాహన ఉంటుంది |
| 2.2.1. విద్యార్థులు ఇంట్లో, సమాజంలో అభ్యసనానికి మద్దతును కలిగి ఉండేలా తల్లిదండ్రులు, సంఘంతో విశ్వసనీయ సంబంధాలను ఏర్పరచడం. |
| **ఎస్ డి 2.3-** వనరులను పంచుకోవడం కోసం సొంత పాఠశాల, ఇతర సంస్థలు, సంఘాల మధ్య పరస్పర సంబంధాలను కొనసాగించగల సామర్థ్యం మొదలైనవి. |
| 2.3.1. విద్యార్థుల అభ్యసన అనుభవాలను మెరుగుపరచడం కోసం ఇతర పాఠశాలలు, సంఘంలోని ఉపాధ్యాయులతో బలమైన సంబంధాలను ఏర్పర్చడం |
| **ఎస్ డి 2.4 -** పాఠశాల లోపల, వెలుపల విభిన్న వాటాదారులతో సంబంధాలను పెంపొందించుకోవడం, సంక్లిష్టమైన వాతావరణంలో చర్చలు జరపగల సామర్థ్యం |
| 2.4.1. సహనం, నమ్మకంతో సంబంధాలను నిర్వహిస్తారు; ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు, వైఖరులను సమర్థించేలా చూడడం. |
| **ఎస్ డి 2.5 -** విద్యార్థులందరికీ కలిపి విద్యా లక్ష్యాలను సాధించడానికి, పాఠశాలలోని సభ్యులందరికీ అనుకూలమైన పని వాతావరణం, శ్రేయస్సును నిర్ధారించడానికి సంస్థ సమర్థవంతంగా పనిచేయడానికి లక్ష్యాలు, వ్యూహాలను రచించి, చేయగల సామర్థ్యం. |
| 2.5.1 విద్యార్థుల కోసం వాస్తవిక లక్ష్యాలను నిర్దేశిస్తారు; ప్రతి ఒక్కరూ సురక్షితంగా, విలువైనదిగా భావించే సహాయక అభ్యసన సంస్కృతిని సృష్టించడం ద్వారా వాటిని సాధించడంలో వారికి సహాయపడడం.<br>2.5.2 స్వీయ, సహచరుల పని సంస్కృతికి దోహదపడడం |

## ప్రమాణం 2: జ్ఞానం, సాధన

| క్షేత్రం 3: ప్రతి పిల్లలలోని ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించడం, ప్రోత్సహించడం | | |
|---|---|---|
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 3.1 - పిల్లల అభివృద్ధి, అభ్యసన** | | |
| **వివిధ దశలు, అభివృద్ధి రంగాలకు సంబంధించిన సిద్ధాంతాల అవగాహన (అభిజ్ఞా, భాషా, సామాజిక, భావోద్వేగ, భౌతిక)** | **ప్రతి ఒక్కరి కోసం అభ్యసన, అభివృద్ధి నమూనాలను గుర్తించడానికి పిల్లలల జ్ఞానం, అవగాహనను వాడడం** | **సహోద్యోగుల కోసం శిశు అభివృద్ధి సిద్ధాంతాల నమూనా అనువర్తన** |
| 3.1.1. అభ్యసన సామర్థ్యం, విజయాల పరంగా తరగతి గదులలో విభిన్న అవసరాలను పరిష్కరించడం. | 3.1.2. విద్యార్థుల విభిన్న అభ్యసన అవసరాలపై అవగాహనను ఉపయోగించి పాఠ్య ప్రణాళిక, లావాదేవీలలో ఈ జ్ఞానాన్ని సముచితంగా పొందుపరచడం. | 3.1.3. విద్యార్థుల విభిన్న అభ్యసన అవసరాలను అర్థం చేసుకోవడానికి, పాఠ్య ప్రణాళిక, లావాదేవీలలో ఈ జ్ఞానాన్ని సముచితంగా పొందుపరచడానికి తోటివారికి సహాయపడడం. |
| **ఎస్ డి 3.2 - అభ్యాసకుని వైవిధ్యం** | | |
| **వివిధ రకాల అభ్యాసకుల వైవిధ్యం (అభ్యసన శైలులు, అభ్యసన అవసరాలు, సామాజిక-ఆర్థిక స్థితి, సంస్కృతి, భాష, కుటుంబ నిర్మాణం మొదలైన వాటితో సహా) స్పష్టమైన అవగాహనను పెంపొందించుకొని పాఠశాల, తరగతి గదిలో ఈ వైవిధ్యాన్ని పరిష్కరించడం.** | **విద్యార్థుల విభిన్న అవసరాలను తీర్చడానికి, సమ్మిళిత తరగతి గది తయారీకి అభ్యసన వనరుల జ్ఞాన అనువర్తన.** | **తరగతి గది అనుభవం ఆధారంగా వ్యక్తిగత విద్యార్థుల విభిన్న అవసరాలను నిర్ధారించే, పరిష్కరించే సామర్థ్యం.** |
| 3.2.1. విద్యార్థులందరినీ సమానంగా చూడడం. వారి సామాజిక, సాంస్కృతిక, లింగ లేదా మతపరమైన నేపథ్యాలతో సంబంధం లేకుండా పాఠశాల, తరగతి గది కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహించడం. | 3.2.2. వివిధ రకాల వనరులను అందిస్తారు; వ్యక్తిగత కథనాలను పంచుకోవడానికి, వారి సందర్భాలకు సంబంధించిన అభిప్రాయాలను వ్యక్తపరచడానికి విద్యార్థులను ప్రోత్సహించడం. | 3.2.3. వ్యక్తిగతఅభ్యాసకుల అవసరాలను నిర్ధారిస్తారు; తదనుగుణంగా బోధనా అభ్యసన వ్యూహాలను అనుసరించడం. |

| | | |
|---|---|---|
| **ఎస్ డి 3.3 - వికలాంగ, ప్రతిభావంత విద్యార్థుల అభ్యసన అవసరాలు** | | |
| **వివిధ రకాల వైకల్యాలు, వాటి ప్రత్యేక అభ్యసన అవసరాలు, అలాగే ప్రతిభావంతులైన పిల్లల అవసరాల గురించి అవగాహన, వారి అభ్యసనానికి మద్దతు ఇవ్వడానికి వ్యూహరచన చేయడం** | **తరగతిలోని వివిధ విద్యార్థుల అవసరాలను గుర్తించడానికి, పరిష్కరించడానికి ప్రత్యేక అవసరాలకు సంబంధించిన జ్ఞానాన్ని ఉపయోగించడం.** | **నిపుణుల జోక్యం అవసరమయ్యే ప్రత్యేక అవసరాలను గుర్తించగల సామర్థ్యం, అటువంటి పరిస్థితులను ఎలా చేరుకోవాలో తోటివారికి సలహాలను అందించడం.** |
| 3.3.1. వికలాంగ, ప్రతిభావంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయబడిన పద్ధతిలో తరగతి గది వాతావరణం, వనరులను నిర్వహించడం.<br>3.3.2. పఠనం, గణిత శాస్త్రం వంటి తరగతి గది పనులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల పట్ల సహనంతో శ్రద్ధ వహిస్తారు. | 3.3.3. వ్యక్తిగత విద్యార్థి అవసరాల ఆధారంగా వివిధ రకాల వనరులు, బోధనా వ్యూహాలను ఉపయోగిస్తారు<br>3.3.4. విద్యార్థుల బలాబలాల ఆధారంగా వారివారి అభ్యసన పై నిర్మించుకోడానికి వారికి సహాయపడేందుకు విద్యార్థి సమూహాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయడం. | 3.3.5. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం వ్యక్తిగతీకరించిన విద్యా ప్రణాళికలను (ఐఈపిలు) రూపొందించడం<br>3.3.6. వికలాంగ, ప్రతిభావంత అభ్యాసకుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదులను మరింత సమ్మిళితంగా ఉండేలా చేయడానికి అనుసరించే బోధనా వ్యూహాలపై సహచరులకు మార్గదర్శకులుగా ఉండడం |
| **క్షేత్రం 4: విషయ జ్ఞానం, సంభావిత అవగాహన, ఉపయోగం** | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 4.1- విషయానికి సంబంధించిన జ్ఞానం, సంభావిత అవగాహన, ఉపయోగం** | | |
| **విషయక్షేత్రం జ్ఞానం, అవగాహన , అనువర్తనాన్ని వ్యాప్తి చేయడంలో సామర్థ్యాలను ప్రదర్శించడం** | **అంతః, అంతర్ పాఠ్యాంశ అనుసంధానాలను వర్తింపజేసి స్థానిక, దేశీయ పరిజ్ఞానాన్ని ఏకీకృతం చేయడం** | **నూతన పాఠ్యాంశాల అవగాహన, పాఠ్యప్రణాళికలో కొత్త భావనలను తీసుకునిరావడం** |
| 4.1.1 భావనలను బోధించడానికి కార్యకలాపాలు, కథలు, ప్రయోగాలు మొదలైన విభిన్న | 4.1.3 ప్రస్తుత, మునుపటి పాఠాల భావనలను అనుసంధానం చేయడం | 4.1.5 పాఠ్యప్రణాళికా అంచనాలను అందుకోవడానికి బోధనా పద్ధతులలో కొత్తదనాన్ని |

| | | |
|---|---|---|
| వ్యూహాలను ఉపయోగిస్తారు.<br>4.1.2. తరగతిలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఖచ్చితంగా, అవసరమైన విధంగా, వివరంగా పరిష్కరించడం | 4.1.4. ఇతర పాఠశాల సబ్జెక్టులు, ఇంకా స్థానిక/ దేశీయ పరిజ్ఞానంతో అనుసంధానం చేయడం | ఆవిష్కరించడం.<br>4.1.6. ఒకరి స్వంత సబ్జెక్ట్ లేదా ఇతర సబ్జెక్ట్‌లకు సంబంధించిన పరిశోధనా కథనాలు, పత్రికలు, మ్యాగజైన్‌లు లేదా పీరియాడికల్ లను క్రమం తప్పకుండా చదవడం. |
| **క్షేత్రం 5: పాఠ్యాంశాలు** | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 5.1- పాఠ్యప్రణాళికా రూపురేఖాచట్రం** | | |
| **సబ్జెక్ట్/శాస్త్రంలో పాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక రూపురేఖాచట్ర లక్ష్యాలపై స్పష్టమైన అవగాహనను పెంపొందించుకోడం** | **అంతః, అంతర్ పాఠ్యప్రణాళికా అనుసంధానాలను అర్థం చేసుకోవడానికి, అభివృద్ధి చేయడానికి సహోద్యోగులతో సహకారం** | **తాజా పరిణామాలు, కొత్త జ్ఞానాన్ని పరిగణనలోకి తీసుకుని పాఠ్యప్రణాళికా సవరణ, అభివృద్ధి** |
| 5.1.1. పాఠ్యాంశాలను బోధించే అంచనాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని పాఠాన్ని బోధించటం. సబ్జెక్ట్/శాస్త్రంలో పాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక రూపురేఖా చట్ర లక్ష్యాలపై స్పష్టమైన అవగాహనను పెంపొందించుకోవడం | 5.1.2. విద్యార్థులలో సంపూర్ణ అభ్యసనాన్ని ప్రారంభించడానికి పాఠ్యాంశాలు, ఇతర సబ్జెక్టుల మధ్య స్పష్టమైన అనుసంధానం చేస్తూ పాఠాన్ని బోధించడం | 5.1.3. ప్రణాళిక, బోధనకి సంబంధించిన తాజా ఆలోచనలను బోధనలో చేర్చడం.<br>5.1.4. కార్యశాలలు, పఠనాలు లేదా ఏదైనా ఇతర మూలాధారం నుండి నేర్చుకున్నవి ప్రణాళికలు, లావాదేవీలకు వర్తింపజేయటం |
| **క్షేత్రం 6: విద్యార్థుల అభ్యసన కోసం విషయ అభివృద్ధి** | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 6.1- శిక్షణ/బోధనా వ్యూహాలు, అభ్యసన వర్గీకరణలు** | | |
| **సాధారణ బోధనా వ్యూహాలు, బోధనలో ఉపయోగించే వర్గీకరణలను అభ్యసన, సాధారణ బోధనా పద్ధతులు, వనరుల అవగాహన** | **సొంత విషయం/బోధన అంశాలలో అభ్యసన వర్గీకరణలు, బోధనా వ్యూహాలను ఉపయోగించి అభివృద్ధిపరంగా తగిన అభ్యసన లక్ష్యాలు/ఫలితాలను అభివృద్ధి చేయడం** | **అభ్యసన సిద్ధాంతాలు, శిక్షణ/ బోధనా వ్యూహాలు, ఆకర్షణీయమైన పాఠ్య ప్రణాళికలను రూపొందించడానికి అభ్యసన వర్గీకరణలను ఎంచుకోవడంలో సహోద్యోగులకు సలహాదారు** |

| | | |
|---|---|---|
| 6.1.1. విషయాన్ని అర్థం చేసుకోవడంలో విద్యార్థుల మధ్య అనిశ్చిత సంభాషణలను సులభతరం చేయడం | 6.1.2. వివిధ అంశాలపై వారి దృక్కోణాలను ప్రశ్నించడానికి, చర్చించడానికి, వాదించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం | 6.1.3. సన్నిహిత అభ్యసనను సులభతరం చేయడానికి నిశ్చిత, అనిశ్చిత చర్యల ఉపయోగంలో, సమతుల్యతను నిర్ధారించడంలో సహచరులకు మార్గదర్శకులు |
| **ఎస్ డి 6. 2 - విభిన్న శిక్షణ/బోధన** | | |
| **విభిన్న శిక్షణ/బోధన వ్యూహాల గురించి స్పష్టమైన గ్రహణశక్తి, అవగాహనను, విద్యార్థుల అభ్యసనలో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో వారి పాత్రను ప్రదర్శించడం** | **విద్యార్థులను అభ్యసనలో నిమగ్నం చేయడానికి విభిన్న శిక్షణ/బోధనల అనువర్తన** | **విద్యార్థుల భాగస్వామ్యం పెంపొందించడానికి అభివృద్ధికి తగిన విభిన్నమైన కార్యకలాపాలు, వ్యూహాలను రూపొందించడంలో సహోద్యోగులకు సలహాదారు.** |
| 6.2.1. పాఠ్యాంశాల లక్ష్యాలను పరిష్కరించడానికి బోధన-అభ్యసన పద్ధతులు, వ్యూహాల కలయికను ఉపయోగించడం | 6.2.3. విభిన్న అభ్యసన అవసరాలను కలిగి ఉన్న సమూహంలోనిఅభ్యాసకుల కోసం ప్రశ్నించడం/ కార్యకలాపాలను వేరు చేయడం ద్వారా అభ్యాసకులకు తగిన సవాలు ఉంటుంది. | 6.2.5. విద్యార్థులు వారి స్వంత దృక్కోణాలను వ్యక్తీకరించడానికి తగిన స్థలంతో విభిన్న సూచనల వ్యూహాలను క్రమం తప్పకుండా ఉపయోగించడం |
| 6.2.2. అభ్యాసకులు అందరికీ ఆలోచనాత్మకమైన, పరిగణించబడిన ప్రతిస్పందనలను అందించడం | 6.2.4. విభిన్న అభ్యసన అవసరాలను కలిగి ఉన్న సమూహంలోని అభ్యాసకులకు కోసం ప్రశ్నించడం/ కార్యకలాపాలను వేరు చేయడం ద్వారా అభ్యాసకులకు తగిన సవాలు ఉంటుంది. | 6.2.6. విద్యార్థులు వారి స్వంత దృక్కోణాలను వ్యక్తీకరించడానికి తగిన స్థలంతో విభిన్న సూచనల వ్యూహాలను క్రమం తప్పకుండా ఉపయోగిస్తారు |
| **ఎస్ డి 6.3 - విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, ఉన్నత-క్రమ ఆలోచనా నైపుణ్యాల వంటి జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వ్యూహాలు, సాధనాలు** | | |
| **విమర్శనాత్మక, సృజనాత్మక ఆలోచన, /లేదా ఇతర ఉన్నత - క్రమ ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేసే సాధారణ బోధనా వ్యూహాలపై లోతైన అవగాహనను చూపడం** | **అటువంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి తగిన బోధనా వ్యూహాలను ఉపయోగించడం** | **ఈ రంగంలో ఇటీవలి ఆవిష్కరణల పరిజ్ఞానం ఆధారంగా కొత్త బోధనా వ్యూహాలను రూపొందించడం** |
| 6.3.1. పిల్లలు రోజువారీ జీవిత | 6.3.3. తరగతి గది బోధనలో భాగంగా | 6.3.5. నిర్దిష్ట పాఠ్యాంశాల |

| | | |
|---|---|---|
| సమస్యలకు భావనలను వర్తింపజేయడంలో సహాయపడే తరగతి గది కార్యకలాపాలను ఉపయోగించడం.<br>6.3.2. సామాజిక-భావోద్వేగ అవసరాలను పరిష్కరించే కొన్ని తరగతి గది కార్యకలాపాలు (ఉదా. ధ్యానం, సర్కిల్ సమయం మొదలైనవి) చేర్చడం. | పిల్లలకు విశ్లేషణ, విచారణ కోసం క్రమంగా అవకాశాలను అందించడం<br>6.3.4. రోజువారీ తరగతి గది కార్యకలాపాలలో సామాజిక పరస్పర చర్య, వ్యక్తీకరణ, సహకారం వంటి సామాజిక-భావోద్వేగ నైపుణ్యాల అభివృద్ధిని చురుకుగా ఏకీకృతం చేయడం | విమర్శనాత్మక ఆలోచన, అన్వేషణ, ప్రశ్నించడం, ప్రతిబింబం మొదలైనవాటిని సులభతరం చేయడానికి బోధనా విధానాలను సృష్టించడం<br>6.3.6. విద్యార్థుల సామాజిక-భావోద్వేగ అవసరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి పరిష్కరించడం |
| క్షేత్రం 7: అభ్యసన ప్రణాళికలు | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 7.1 - అభ్యసన లక్ష్యాలు, ఉద్దేశ్యాలు** | | |
| **కొలవగల, సాధించగల అభ్యసన లక్ష్యం ఇంకా ఉద్దేశ్యం పై అవగాహన** | **పాఠ్యాంశాల నిర్మాణంతో సమలేఖనం చేయబడిన విషయం కోసం కొలవదగిన, సాధించగల అభ్యసన లక్ష్యాలు, ఉద్దేశ్యాలు సృష్టించడం.** | **అధిక అంచనాలను ఏర్పరచుకోవడం, సవాలు చేసే ఇంకా సాధించగల లక్ష్యాలను అభివృద్ధి చేయడం, విద్యార్థుల వివిధ అవసరాలను తీర్చడం, వారి సమగ్ర అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవడం** |
| 7.1.1. విస్తృత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేయడం. అభ్యసన ఫలితాలకు తగిన విధంగా కార్యకలాపాలు, మదింపులను అనుసంధానించడం | 7.1.2. సబ్జెక్ట్ లక్ష్యాలు, ఉద్దేశ్యాలను సాధించడానికి అభ్యసన ఫలితాలను రూపొందించడం | 7.1.3. అవసరమైనప్పుడు, నిర్దిష్ట అభ్యసన ఫలితాలను పరిష్కరించేటప్పుడు స్థానిక సందర్భం,అభ్యాసకుల అవసరాలకు అనుగుణంగా పాఠం, వ్యూహాలను సందర్భోచితంగా మార్చడం |
| **ఎస్ డి 7.2 - అభ్యసన అనుభవాల ప్రణాళిక** | | |
| **నిర్దిష్ట అభ్యసన ఉద్దేశ్యం కోసం అభ్యసన ప్రణాళికను అభివృద్ధి చేయగల సామర్థ్యం** | **అభ్యసనకుల అవసరాలను పరిగణలోకి తీసుకుని విభిన్న అభ్యసన ప్రణాళికలను రూపొందించడం** | **పాఠ్యప్రణాళిక ఆధారంగా అనుసంధానిత అభ్యసన ప్రణాళికల శ్రేణిని సృష్టించగల సామర్థ్యం** |

| | | |
|---|---|---|
| 7.2.3. విషయం, ఫలితాలు, కార్యకలాపాలు, మదింపు వ్యూహాలతో సమగ్ర పాఠ్య ప్రణాళికలను అభివృద్ధి చేయ్యడం | 7.2.4. అదనపు మద్దతు అవసరమయ్యేఅభ్యాసకుల కోసం నిర్దిష్ట కార్యాచరణలు, వనరులను రూపొందించడం (ఉదా. చదవడానికి కష్టపడుతున్న పాఠకుల కోసం సరళమైన వచనాలు). | 7.2.5. పిల్లలలు సబ్జెక్టును ఎలా నేర్చుకుంటారు, ముందు తరగతులలో వారి అభ్యసన ఆధారంగా భావనలు, అధ్యాయాలను వరుసగా నిర్వహించే పాఠ్య ప్రణాళికలను రూపొందించడం |
| **క్షేత్రం 8:** అభ్యసన మదింపు, అభ్యసన కోసం, మదింపు అభ్యసనగా మదింపు | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ఎస్ డి 8.1- మదింపు వ్యూహాలు** | | |
| **వివిధ రకాల మదింపు వ్యూహాలు, ఉపకరణాల అవగాహన** | **విద్యార్థుల అభ్యసన అవసరాల ఆధారంగా తగిన మదింపు వ్యూహాలను ఎంచుకోవడం** | **సంస్థాగత, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మదింపు విధానాల పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం** |
| 8.1.1. విద్యార్థులను అంచనా వేయడానికి తరగతి గది పరిశీలన, ప్రశ్నించడం, నోట్‌బుక్‌లలో రాయడం (అధ్యాయం ముగింపు ప్రశ్నలు) వంటి వ్యూహాలను ఉపయోగించడం.<br>8.1.2. బోధన-అభ్యసన ప్రక్రియల సమయంలో విద్యార్థులకు అనిశ్చిత ప్రశ్నలను వేయడం. | 8.1.3. విద్యార్థుల అభ్యసన అవసరాలకు అనుగుణంగా పథకాలు, ప్రదర్శనలు, ప్రయోగాలు, క్విజ్ క్షేత్ర పరిశీలన, కేస్ స్టడీస్ వంటి అనేక రకాల పద్ధతులను క్రమం తప్పకుండా ఉపయోగించడం<br>8.1.4. అంశం గురించి విద్యార్థులకు ఏమి తెలుసో, వారు ఏమి అర్థం చేసుకోగలరో తెలుసుకోవడానికి విద్యార్థులతో సంభాషణలు చేయడం | 8.1.5. సంబంధిత విధాన పత్రాలలో సిఫార్సు చేసిన విధంగా తరగతి గదులలో మదింపుల ఉత్తమ పద్ధతులను అమలు చేయడం<br>8.1.6. తరగతి గదులలో అభ్యసన కోసం మదింపుని; మదింపు ద్వారా నేర్చుకోడాన్ని ఉపయోగించడం |
| **ఎస్ డి 8.2 - మదింపు సమాచారం** | | |
| **మదింపు సమాచారం నుండి విద్యార్థులపై అంతర్దృష్టులను ఉత్పాదించటం** | **లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడానికి, అభ్యసన ప్రణాళికలను రూపొందించడానికి మదింపు వివరాలను ఉపయోగించడం** | **విద్యార్థి/తరగతి పనితీరుపై ఏకీకృత వీక్షణను రూపొందించడానికి బహుళ మూలాధారాల నుండి సమాచారాన్ని** |

| | | |
|---|---|---|
| | | **ప్రభావితం చేయడం; తగిన నివారణ ద్వారా అభ్యసనానికి మద్దతు ఇవ్వడం** |
| 8.2.1. తరగతి గది అభ్యసనలో సాధారణ సమస్యలు, ప్రత్యామ్నాయ భావనలను గుర్తించడానికి, పరిష్కరించడానికి మదింపు వివరాలను ఉపయోగించడం | 8.2.2. విద్యార్థుల నిర్దిష్ట అభ్యసన అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలు, బోధనా శాస్త్రాన్ని తగినంతగా సవరించడానికి మదింపు వివరాలను ఉపయోగించడం | 8.2.3. బోధన, ప్రణాళికలో మెరుగుదల ఉన్న అంశాలను గుర్తించడానికి బహుళ మదింపులను ఉపయోగించి సేకరించిన విద్యార్థుల అభ్యసనపై సమాచారాన్ని సంశ్లేషణ చేయడం<br>8.2.4 బోధన, ప్రణాళికలో మెరుగుదల ఉన్న అంశాలను గుర్తించడం, నిర్దిష్ట జోక్యాలను రూపొందించడం |
| **ఎస్ డి 8.3 - సమాచారం, ప్రతిపుష్టి** | | |
| **విద్యార్థుల పనితీరు వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, సంరక్షకులకు తెలియపరచడం** | **తల్లిదండ్రులు, సంరక్షకులతో విద్యార్థి పనితీరుపై నిర్దిష్ట అభిప్రాయాన్ని పంచుకోవడం** | **విద్యార్థుల అభ్యసనానికి మార్గనిర్దేశం చేయడంలో తల్లిదండ్రులు, సంఘ సభ్యులతో సహకరించడం** |
| 8.3.1. విద్యార్థులకు వారి పనిని తనిఖీ చేస్తున్నప్పుడు లేదా వారి సమాధానాలకు ప్రతిస్పందిస్తున్నప్పుడు నిర్దిష్ట గుణాత్మక అభిప్రాయాన్ని అందించడం<br>8.3.2. తల్లిదండ్రులు, సంరక్షకులతో పిల్లల పనితీరును, ప్రధానంగా వారి మార్కులు, తరగతిలో పాల్గొనడం గురించి పాఠశాల నిర్వహించే పిటిఏ సమావేశాలలో చర్చించడం | 8.3.3. క్రమ పద్ధతిలో మెరుగుదల కోసం నిర్దిష్ట సూచనలతో వారి స్వంత పనితీరుపై ప్రతి విద్యార్థికి వివరణాత్మక అభిప్రాయాన్ని అందించడం.<br>8.3.4. విద్యార్థి పనితీరుపై తల్లిదండ్రులతో/ సంరక్షకులతో నిర్దిష్ట, వివరణాత్మక ప్రతిపుష్టిని పంచుకోవడం. | 8.3.5. స్వంత, సన్నిహితుల మదింపు ద్వారా వారి పనితీరును ప్రతిబింబించేలా విద్యార్థులను ప్రోత్సహించడం.<br>8.3.6. తల్లిదండ్రులు/ సంరక్షకులకు ఇంట్లో వారి పిల్లల అభ్యసనానికి ఎలా తోడ్పడాలనే దానిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలను అందించడం |

| క్షేత్రం 9: విద్యలో సాంకేతికత వినియోగం, సమీకృతం చేయడం | | |
|---|---|---|
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **విద్యలో సాంకేతికత పాత్రను అర్థం చేసుకోవడం** | **బోధన - అభ్యసన, మదింపు, తరగతి గది నిర్వహణకు మద్దతుగా ఐసిటి ఉపకరణాలను ఉపయోగించడం** | **స్వీయ, స్వీయ, సహోద్యోగుల కోసం బోధన - అభ్యసనానికి మద్దతు ఇవ్వడానికి తగిన సాంకేతిక వనరులను సృష్టించడం సహోద్యోగుల కోసం బోధన - అభ్యసనానికి మద్దతు ఇవ్వడానికి తగిన సాంకేతిక వనరులను సృష్టించడం** |
| 9.1. నిర్దిష్ట భావనలను బోధించడం, ప్రభావాన్ని మెరుగుపరచగల తగిన సమాచార, సాంకేతిక (ఐసిటి) వనరులను గుర్తించడం | 9.2. బోధనా పద్ధతులను అలాగే మదింపు పద్ధతులను సృజనాత్మకంగా సవరించడానికి ఇప్పటికే ఉన్న ఐసిటి ఉపకరణాలను సమర్థవంతంగా ఉపయోగించడం | 9.3. స్వీయ, సహోద్యోగుల బోధనా అభ్యసన కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఐసిటి వనరులను సృష్టించడం. |
| ఎస్ డి **10.1** - సురక్షిత, అభివృద్ధిపరిచే, సహాయక అభ్యసన వాతావరణం | | |
| **సురక్షిత, సమ్మిళిత తరగతి గదిని సృష్టించడానికి సౌకర్యాలు, వనరులను నిర్వహించడం** | **నిర్భయంగా అభిప్రాయాలను పంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించడంతో సహా సమ్మిళిత, సహాయక అభ్యసన వాతావరణాన్ని తయారు చేయడం** | **సురక్షిత, సమ్మిళిత తరగతి గదిని అభివృద్ధి చేయడంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం** |
| 10.1.1. తరగతి గది పనితీరు కోసం దినచర్యలను, విధానాలను రూపొందించడం | 10.1.3. విద్యార్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని సౌకర్యవంతమైన తరగతి గది దినచర్యలను రూపొందించడం | 10.1.5. బాధ్యత తీసుకునే విద్యార్థులతో కలిసి తరగతి గది దినచర్యలను అభివృద్ధి చేయడం |
| 10.1.2. విద్యార్థుల మధ్య కదలిక, సంభాషణ ప్రోత్సహించే ఒత్తిడి లేని తరగతి గది వాతావరణాన్ని నిర్ధారించడం | 10.1.4. సంబంధిత రోజువారీ సమస్యలపై బహిరంగంగా అభిప్రాయాలను పంచుకోవడానికి, చర్చలు జరపడానికి విద్యార్థులను ప్రోత్సహించడం (ఉదా. ఆందోళన భావనలు, బెదిరింపు సమస్యలు, | 10.1.6. సురక్షిత, సమ్మిళిత, సర్దుకుపోయే తరగతి గదుల స్ఫూర్తిని ప్రతిబింబించే తరగతి గది కోసం నిబంధనలను విద్యార్థులతో కలిసి సృష్టించడం. |

| | | |
|---|---|---|
| | నమ్మకాన్ని పెంచడం మొదలైనవి) | |
| **ఎస్ డి 10. 2 - తరగతి గది నిర్వహణ** | | |
| **తరగతి గది నిర్వహణ విధానాల పరిజ్ఞానం, వాటిని ఉపయోగించగల సామర్థ్యం** | **విద్యార్థి ప్రవర్తనలో వైవిధ్యాన్ని అర్థం చేసుకుని పరిగణలోకి తీసుకోవడం** | **విద్యార్థులలో స్వీయ-క్రమశిక్షణ, వ్యక్తిగత బాధ్యత, నాయకత్వాన్ని (ఆదర్శ పాత్ర)అభివృద్ధి చేయడం** |
| 10.2.1. తరగతి గదిలో స్వంత నియమనిబంధనలను రూపొందించడం; విద్యార్థి ప్రవర్తన సంబంధిత సమయంలో తనిఖీ చేసి సరిదిద్దడం | 10.2.2. విద్యార్థి ప్రవర్తనను సందర్భంతో అనుసంధానించడం, తగిన విధంగా ప్రతిస్పందించడం. | 10.2.3. ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థులతో కలిసి అంచనాలను అభివృద్ధి చేయడం. ఈ అంచనాలను స్వయంగా తర్కించుకునేలా వారిని ప్రోత్సహించడం |
| **ఎస్ డి 10. 3 - తరగతి గదిలో ప్రభావశీల వ్యక్తీకరణ** | | |
| **వివిధ శాబ్దిక, అశాబ్దిక తరగతి వ్యక్తీకరణ వ్యూహాలను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పొందడం** | **భాగస్వామ్య అభ్యసనానికి వివిధ శాబ్దిక, అశాబ్దిక తరగతి గది వ్యక్తీకరణ వ్యూహాలను ఉపయోగించడం, వాటికి ప్రతిస్పందించడం** | **సహోద్యోగులకు వారి తరగతి గది వ్యక్తీకరణను మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వడానికి / మార్గనిర్దేశం చేయడానికి నిర్మాణాత్మక ప్రతిపుష్టిని అందజేయడం** |
| 10.3.1. కంటి చూపు, సంజ్ఞలు, మాట అందించడం మొదలైన తగిన శాబ్దిక, అశాబ్దిక వ్యక్తీకరణ వ్యూహాలను ప్రదర్శించడం. | 10.3.2. విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వివిధ సముచితమైన శబ్ద, అశాబ్దిక వ్యక్తీకరణ వ్యూహాలను ఉపయోగించడం.<br>10.3.3. విద్యార్థుల అశాబ్దిక సంభాషణను అర్థం చేసుకుని, బోధించేటప్పుడు తన స్వంత వ్యక్తీకరణ వ్యూహాలలో తగిన సర్దుబాట్లు చేసుకోవడం | 10.3.4. తరగతి గదిలో సమర్థవంతమైన వ్యక్తీకరణ వ్యూహాలను అమలు చేయడంలో మార్గదర్శకులు సన్నిహితులు |


| ఎస్ డి 10.4- భాషా వైవిధ్యం, బహుభాషావాదం | | |
|---|---|---|
| **భాషా వైవిధ్యం, సంబంధిత భాష(ల)లో నైపుణ్యంతో సంబంధం లేకుండా పిల్లలందరి పట్ల సమతుల్యతను ప్రదర్శించడం** | **బోధన, అభ్యసనాన్ని సులభతరం చేయడానికి తరగతిలో బహుభాషావాదాన్ని ఉపయోగించడంలో సహోద్యోగులకు మద్దతు ఇవ్వడం** | **సహోద్యోగులలో బోధన, అభ్యసనాన్ని సులభతరం చేయడానికి బహుభాషావాదాన్ని ఉపయోగించాలని సూచించడం** |
| 10.4.1. తరగతి గది కార్యకలాపాల సమయంలో అవసరమైన విధంగా బోధనా మాధ్యమం, స్థానిక భాష మధ్య మార్చుకోవడం | 10.4.2. భాషాపరమైన వైవిధ్యంగల తరగతి గదిలో ఆదత్తంచేసుకున్న వ్యూహాలపై మార్గదర్శకులు సన్నిహితులు ఉండడం. | 10.4.3. అభ్యసన ద్వారా, వ్యాసాలు రాయడం ద్వారా, సహచరులతో చర్చలు మొదలైన వాటి ద్వారా తరగతి గదులలో మెరుగైన అభ్యసన కోసం బహుభాషా బోధన ఆవశ్యకతను ప్రదర్శించడం. |

## ప్రమాణం 3: వృత్తిపరమైన వృద్ధి, అభివృద్ధి

| క్షేత్రం 11: అభ్యసన అవసరాలు | | |
|---|---|---|
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **అభ్యసన అవసరాలను గుర్తించి స్వంత వృత్తిపరమైన అభివృద్ధి కోసం లక్ష్యాలను ఏర్పరచడం** | **భాగస్వామ్యులనుండి స్వీకరించిన సలహాల ఆధారంగా వృత్తిపరమైన అభివృద్ధి ప్రణాళికను రూపొందించడం** | **సహోద్యోగులకు వృత్తిపరమైన అభివృద్ధి అవకాశాల ప్రణాళిక, ఆచరణ** |
| 11.1. అభివృద్ధికి సంబంధించిన విస్తృత అంశాలను పరిష్కరించడానికి ప్రణాళికను గుర్తించడం<br>11.2. నిర్దిష్ట అభ్యసన అవసరాల కోసం కార్యశాలలు, సమావేశాలు, శిక్షణలు, మొదలైనవాటిని కోరుకోవడం. | 11.3. అభివృద్ధి అంశాలను పరిష్కరించ డానికి చర్య పరిశోధన లేదా ఇతర క్రియాశీల చర్యలును చేపట్టడం.<br>11.4. వ్యాసాలు, పుస్తక అధ్యాయాలు, పుస్తకాలు, సహచరులు సమీక్షించిన ప్రచురణలు రాయడం | 11.5. సహోద్యోగుల అభ్యసన అవసరాలను గుర్తించి, తీర్చడానికి తగిన చర్యలను చేపట్టడంలో వారికి మార్గదర్శకులుగా ఉండడం.<br>11.6. పత్రికలు మొదలైన వాటికి వ్యాసాలు రాయడంలో, చర్య పరిశోధన చేయడంలో సన్నిహితులు, మార్గదర్శకులు. |
| **క్షేత్రం 12: ప్రతిబింబ అభ్యాసం** | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **ప్రతిబింబ అభ్యాసాల అవగాహనను** | **సొంత బోధనా సాధనని సవరించడానికి** | **ప్రతిబింబ అభ్యాసాలు వర్తింపజేయడంలో సహోద్యోగులకు మద్దతునివ్వటం/మార్గ** |

| ప్రదర్శించడం | ప్రతిబింబ పద్ధతులను ఉపయోగించడం | దర్శకత్వాన్ని వ్వటం |
|---|---|---|
| 12.1. సొంత అభ్యాస బలాలు, బలహీనతలను చర్చించడం.<br>12.2. ప్రతి విద్యార్థి బలాలు, బలహీనతలను చర్చించడం. | 12.3. విద్యార్థుల అభ్యసన అవసరాల వెలుగులో పాఠ్య ప్రణాళికలు, తరగతి గది వ్యూహాల ప్రతులు ప్రతిబింబించటం<br>12.4. తరగతి గదులలో మెరుగైన బోధన-అభ్యసన కోసం అభ్యసనాన్ని మార్చడానికి చేపట్టిన బహుళ | 12.5. ప్రతిబింబ సాధన ఆచరణలో సహోద్యోగులకు మార్గదర్శకులుగా ఉండడం<br>12.6. కొనసాగుతున్న అభ్యసన కోసం సహోద్యోగ మద్దతు సమూహాన్ని రూపొందించడానికి చొరవ తీసుకోవడం. |
| **క్షేత్రం 13: అభ్యసన సమూహంలో పాల్గొనటం, భాగస్వామ్యం** | | |
| **ప్రావీణ్య ఉపాధ్యాయుడు** | **ఉన్నత ఉపాధ్యాయుడు** | **నిపుణ ఉపాధ్యాయుడు** |
| **పాఠశాల లోపల, వెలుపల నేర్చుకునే అవకాశాలలో పాల్గొనడం** | **సమావేశాలు, సెమినార్లు లేదా వెబ్‌నార్లలో వారి పరిశోధన, అభ్యసనాన్ని ప్రదర్శించడం** | **పాఠశాలలో అభ్యసన సమూహాన్ని ప్రారంభించి, వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం** |
| 13.1. పాఠశాల లోపల, వెలుపల భాగస్వామ్య అభ్యసన అవకాశాల కోసం వివిధ మాధ్యమాలలో వివిధ వనరులను ఉపయోగించడం, పాల్గొనడం.<br>13.2. వృత్తిపరమైన అభ్యసన, విచారణను ప్రోత్సహించే సంబంధిత కార్యక్రమాలలో పరిశీలకుని హోదాలో హాజరవ్వడం. | 13.3. రాష్ట్ర స్థాయి సమావేశాలు/ సెమినార్‌లలో సొంత అభ్యసనాలు, తరగతి గది ప్రయోగాలు మొదలైనవాటిని క్రమం తప్పకుండా ప్రదర్శించడం<br>13.4. జాతీయ సమావేశాలు/ సెమినార్‌లలో సొంత అభ్యసనాలు, తరగతి గది ప్రయోగాలు మొదలైన వాటిని క్రమం తప్పకుండా ప్రదర్శించడం | 13.5. సహోద్యోగుల అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి కార్యశాలలు, సమావేశాలు, శిక్షణలు, సెమినార్‌లు, మొదలైనవాటిని సంయుక్తంగా నిర్వహించడం<br>13.6. పొరుగు పాఠశాలల నుండి ఉపాధ్యాయుల విస్తృత అభ్యసన సమూహం అభివృద్ధికి కృషి చేయటం. |

# 7. ఎన్‌పిఎస్‌టిపై ఎస్ సిటిక్యూ కోసం డిజిటల్ అవస్థాపన ప్రణాళిక



## ఎన్ పిఎస్ టి పరిధిలో సూచించబడిన విభాగాల పని

- **ఎస్ పిఎస్ టి వెబ్ సైట్ తయారీ**

  ఉపాధ్యాయ భాండాగారం, అభ్యసన భాండాగారం, యోగ్యత నిర్వహణ, ఎన్‌పిఎస్‌టి మదింపు కోసం (స్వీయ, మార్గదర్శకత్వం వహించిన), ఎన్‌పిఎస్‌టి అమలు కోసం అంకాత్మక(డిజిటల్) ప్రణాళిక, సంస్థ , కార్యక్రమాల నిర్వహణ, DIKSHA/NISHTHAతో స్వీయ-అభ్యసన సేవ, అభ్యసన/శిక్షణ/సిపిడి భాండాగారం, ప్రతి క్షేత్రం, ప్రమాణంలో ఉపాధ్యాయుల అవగాహన పరిధిని పెంచడానికి ఉపాధ్యాయుల కోసం ఇ-పోర్ట్ ఫోలియోల తయారీ, ఉపాధ్యాయులు వారి మార్కులను తిరిగి పొందే విధానం, వివిధ సామర్థ్యాలపై పనితీరు, స్వీయ-మదింపు సాధనాలు, ఉపాధ్యాయుల సమాచార నిధిని అభివృద్ధి చేయడం.

- **ఎస్ పిఎస్ టి అమలు, పర్యవేక్షణ సాఫ్ట్‌వేర్**
  - రాష్ట్ర , జాతీయ స్థాయిలో ఎన్ పిఎస్ టి అమలుకై నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ
  - ఉపాధ్యాయుల నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి పర్యవేక్షణ
  - ఉపాధ్యాయ అధ్యాపకుల కోసం డిజిటల్ మాధ్యమం
  - నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కోసం స్వీయ కోర్సులు
  - వెబ్, యాప్ ఆధారిత అభ్యసన పరిష్కారం
  - జాతీయ రిపోజిటరి తయారీ
  - సర్వీసులో ఉన్న - ఉపాధ్యాయులు
  - సర్వీసుకు పూర్వ- ఉపాధ్యాయులు
  - అభ్యసన మార్గ పర్యవేక్షణ
- **నియంత్రణా నిర్వహణ , సమాచార పంపకం**
- **డిజిటల్ నిర్వహణ, సంధాయకత**
  - లక్షిత సమూహ/భాగస్వాములతో తక్షణ సమావేశం కోసం డిజిటల్ సమావేశ మాధ్యమం

**చిత్రం. 6 ఎస్ పిఎస్ టి పై ఎస్ సిటిక్యూ అంకాత్మక అభివృద్ధి ప్రణాళికపై దృష్టాంతం**




చిత్రం. 7 అంకాత్మక ప్రణాళికపై దృష్టాంతం




చిత్రం. 8 ప్రయోగాత్మక అధ్యయనం అమలు పై దృష్టాంతం

# దృష్టాంతాల జాబితా


| క్ర.సం. | చిత్రం | పేజీ |
|---|---|---|
| 1. | ఉపాధ్యాయుల సంసిద్ధతపై దృష్టాంతం | 8 |
| 2. | వృత్తి ప్రమాణాలు & సామర్థ్యం దృష్టాంతం | 13 |
| 3. | ప్రధాన విలువలు & నైతికతపై దృష్టాంతం | 14 |
| 4. | జ్ఞానం & అభ్యాసం పై దృష్టాంతం | 15 |
| 5. | వృత్తిపరమైన వృద్ధి, అభివృద్ధిపై దృష్టాంతం | 15 |
| 6. | ఎన్ పిఎస్ టి పై ఎన్ సిటిక్యూ అంకాత్మక అభివృద్ధి ప్రణాళికపై దృష్టాంతం | 42 |
| 7. | అంకాత్మక ప్రణాళికపై దృష్టాంతం | 43 |
| 8. | ప్రయోగాత్మక అధ్యయనం అమలు పై దృష్టాంతం | 43 |

# సంక్షిప్త అక్షరాలు

| | | |
|---|---|---|
| ACR | Annual Confidential Report | వార్షిక రహస్య నివేదిక |
| APR | Annual Performance Appraisal | వార్షిక పనితీరు అంచనా |
| CPD | Continuous Professional Development | నిరంతర వృత్తిపరమైన వృద్ధి |
| DIET | District Institute of Education & Training | జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ |
| DPEP | District Primary Education Project | జిల్లా ప్రాథమిక విద్యా పథకం |
| FLN | Foundational Literacy and Numeracy | పునాదిపూర్వక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం |
| GoI | Government of India | భారత ప్రభుత్వం |
| ICT | Information and Communication Technology | ఐసిటి సమాచార - ప్రసార సాంకేతికత |
| INSET | Inservice Education and Training | సర్వీసులో విద్య, శిక్షణ |
| JNVS | Jawahar Navodaya Vidyalaya Samiti | జవహర్ నవోదయ విద్యాలయ సమితి |
| KVS | Kendriya Vidyalaya Sangathan | కేంద్రీయ విద్యాలయ సంఘటన్ |
| MoE | Ministry of Education | విద్యా మంత్రిత్వ శాఖ |
| NCTE | National Council of Teacher Education | జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి |
| NCERT | National Council of Educational Research & Training | జాతీయ విద్య పరిశోధన - శిక్షణ మండలి |
| NCFTE | National Curriculum Framework for Teacher Education | జాతీయ ఉపాధ్యాయ విద్య పాఠ్యప్రణాళిక |
| NCTQ | National Centre for Teacher Quality | జాతీయ ఉపాధ్యాయ నాణ్యత కేంద్రం |
| NEP 2020 | National Education Policy 2020 | జాతీయ విద్యా విధానం 2020 |
| NIEPA | National Institute for Educational Planning and Administration | జాతీయ విద్య ప్రణాళిక, పాలనా సంస్థ |
| NPST | National Professional Standards for Teachers | జాతీయ ఉపాధ్యాయ వృత్తి ప్రమాణాలు |
| NMM | National Mission for Mentoring | జాతీయ మార్గదర్శకత్వ మిషన్ |
| PI | Performance Indicator | పనితీరు సూచిక |
| PSTE | Pre-service Teacher Education | సేవకు-పూర్వ ఉపాధ్యాయ విద్య |
| RIE | Regional Institute of Education | ప్రాంతీయ విద్యా సంస్థ |
| RPL | Recognition of Prior Learning | మునుపటి అభ్యసన గుర్తింపు |
| RTE | Right to Education | విద్యా హక్కు |
| SCERT | State Council of Educational Research & Training | రాష్ట్ర విద్యాపరిశోధన - శిక్షణ సంస్థ |
| SSA | Sarva Shiksha Abhiyan | సర్వ శిక్ష అభియాన్ |
| TEI | Teacher Education Institution | ఉపాధ్యాయ శిక్షణ సంస్థ |
| TEP | Teacher Education Programme | ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం |
| TET | Teacher Eligibility Test | ఉపాధ్యాయ అర్హత పరీక్ష |

# గ్రంథ పట్టిక


- Australian Institute for Teaching and School Leadership. (2018). Australian Professional Standards for Teachers.

  https: /www.aitsl.edu.au/docs/default-source/national-policy-framework/australian- professional-standards-for-teachers.pdf

- Department of Education. (2021). Teachers' Standards: Guidance for School Leaders, School Staff and Governing Bodies.

  https://assets.publishing.service.gov.uk/government/uploads/system/uploads/attachme nt_data/file/1040274/Teachers_Standards_Dec_2021.pdf

- Education International and UNESCO. (2019). Global Framework of Professional Teaching Standards.

  https://issuu.com/educationinternational/docs/2019_ei-unesco_framework

- Government of India (2020a). National Education Policy 2020.
  https://www.education.gov.in/sites/upload_files/mhrd/files/NEP_Final_English_0.pdf
- Government of India. (2022b). The constitution of India.

  https: /cdnbbsr.s3waas.gov.in/s380537a945c7aaa788ccfcdf1b99b5d8f/uploads/2023/05/2023050195.pdf

- National Commission on Teachers. (1986). The Teacher and Society: Report of the National Commission on Teachers-I.

- National Council for Teacher Education. (2009). National Curriculum Framework for Teacher Education. New Delhi: NCTE.

- National Council of Educational Research and Training. (2005). National Curriculum Framework 2005. NCERT.

- National Council of Educational Research and Training. (2019). Teacher's Self-Assessment. https://ncert.nic.in/pdf/announcement/TSAR.pdf

- National Qualifications Authority. (2021). Teacher Standards for the UAE.
  https://tls.moe.gov.ae/Downloads/SNSC%20standards%20teachers%20English.pdf
- The Right to Free and Compulsory Education Act. (2009). (Gazette Extraordinary), Ministry of Law and Justice, Government of India, New Delhi.

  https: /righttoeducation.in/sites/default/files/Right%20of%20Children%20to%20Free

  %20and%20Compulsory%20Education%20Act%202009%20(English).pdf

- Verma, J.S. (2013). Report of the Committee on Amendments to Criminal Law, 2013. New Delhi.

  https://adrindia.org/sites/default/files/Justice_Verma_Amendmenttocriminallaw_Jan2013.pdf

By e-mail / Hand / Speed Post / Fax

**NCTE-Acad013/2/2021-O/o US(Acad.)-HQ** 31st August 2021

**OFFICE ORDER (Revised)**

It is decided to constitute a committee of the following members on National Professional Standards for Teachers (NPST) within NCTE. The committee would examine the relevance of para 5.20 of NEP 2020 and devise an appropriate strategy for developing & designing a National document on NPST.

| Sl. No. | Name & Address | Designation |
|---|---|---|
| 1. | Prof. CK Saluja, (Rtd). CIE, DU. New Delhi, | Chair |
| 2. | Prof. Anil Kumar Shukla. VC. KMCL University. Lucknow, UP | Member |
| 3. | Dr. Shakila T Shamshu. former OSD. DONE. MoE. New Delhi | Member |
| 4. | Prof Padma Sarangpani, TISS. Maharashtra | Member |
| 5. | Prof. Ranjana Arora, NCERT, New Delhi | Member |
| 6. | Prof K Ramchandran (Rdt) NIEPA. New Delhi | Member |
| 7. | Dr. Vishwajit Saha, Director CBSE. New Delhi | Member |
| 8. | Dr. Robin Chetri, SCERT, Gangtok, Sikkim | Member |
| 9. | Ms. Ramya Vcnkatraman. CENTA, Bangalore, Karnataka | Member |
| 10. | Shri. D K Chaturvedi, Under Secretary. NCTE. New Delhi | Convener |
| 11. | Dr. Parul. Senior Academic Consultant, NCTE, New Delhi | Co-convener |

2. Terms of Reference: -

i. Formulation of pragmatic aspects of the policy of NEP on NPST and Cross linking.

ii. Evolving guideline for the establishment of National Centre for Teachers Quality (NCTQ) under NPST at NCTE lig.. New Delhi.

iii. Structured plan of Action on Implementation of NPST and State grading formula.

iv. Review of data of digital consultations institutional consultation on NPST and developing strategy for National/ State level consultation for preparing this national document.

v. There are many countries which have the mechanism of National Professional Standards for Teachers (NPST). Mapping of NPST of these and some other countries and Development& Design of a draft framework on NPST.

vi. Extensive review of the inputs collected during the consultation period across the country will be done by the expert committee.

Kesang Y Sherpa

Cont. Pg 2/-

vii. The committee will then undertake a review of the areas of the teacher activities requiring common/current competency level of teachers. The committee will finally formulate the draft going through the several revisions before the NPST Draft is released for public review. Comments by the reviewers from amongst the stakeholders will then be used to prepare a final draft for notification.

viii. Preparation of a Self-Development Guide/Assessment Tools on NPST will also be designed for successful implementation of NPST. This will also include the teacher's professional role and responsibility in terms of quality because of the teacher's growing role beyond the classroom, achievement of standards as well underlying teachers's participation in decision to the education matter at the school/district/sale/national level.

ix. Ensuing Completion of all tasks within 3 months, so as to implement NPST from Academic Session 2022-23.

x. Any other point found relevant to NPST implemention as per the directive of NEP 2020.

xi. To hold discussion/meeting with other stakeholders whenever necessary. The Committee may consult/co-opt teachers / Principals/ Experts as when required.

xii. TA/DA/Sitting fees shall be paid as per the NCTE Rules. The NCTE would provide the secretarial assistance as per requirement.

3. This has approval of the competent authority.

**(Kesang Y. Sherpa)**
**Member Secretary**

Copy to-

1) PS to CP for information please.

2) Deputy Secretary/Under Secretary, GA/Academic/Accounts/EDP, NCTE.

3) Copy to all concerned.

4) Guard file.

गुरुर्गुरुतमो धाम

NCTE

## కాపీరైట్

ఈ పత్రం, వివరించిన అన్ని ప్రక్రియలు జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి మేధో సంపత్తి, కాపీరైట్ ద్వారా రక్షించబడతాయి.

సర్వహక్కులు రక్షితం

Language consultancy and translation facilitated by
**National Translation Mission**
Central Institute of Indian Languages, Mysore

जाతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి
(భారత ప్రభుత్వ చట్టబద్ధ సంస్థ)
**National Council for Teacher Education**
(A Statutory Body of the Government of India)